

KADILIMCHE VAARTHA Telugu daily

# కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

బ్యూరో చీఫ్ జోడు రమేష్ కుమార్, కడప జిల్లా, అన్నమయ్య జిల్లా సంపుటి : 11 సంచిక : 239 శనివారం 29 ఆగస్టు 2026 పేజీలు 8 వెల : 05

Published From Kadapa : Circulated at | Ananthapuram | Tirupati | Vishakapatnam | Tadepalligudem | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Vijayawada | Ongole | Chittore | Khammam | Hyderabad | Mahabubnagar

## పచ్చదనాన్ని పెంచేందుకు అన్ని చర్యలు తీసుకుంటాం



- గ్రీన్ బోర్డ్ ఛైర్మన్ నాగబాబు
- మంగళగిరిలోని అటవీ శాఖ కార్యాలయంలో గ్రీన్ బోర్డు ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన నాగబాబు
- ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన నాగబాబు దంపతులు
- రాష్ట్రంలో 29 శాతం గ్రీనరీ ఉంది, దానిని 2047 నాటికి 50 శాతానికి పెంచేందుకు కృషి చేస్తా

**అమరావతి**

రాష్ట్రంలో పచ్చదనాన్ని పెంచేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని గ్రీన్ బోర్డ్ ఛైర్మన్, ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబు చెప్పారు. మంగళగి రిలోని అటవీ శాఖ కార్యాలయంలో గ్రీన్ బోర్డు ఛైర్మన్‌గా నాగబాబు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, అధికారులు శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్రంలో 29 శాతం గ్రీనరీ ఉందని, దానిని 2047 నాటికి 50 శాతానికి పెంచేందుకు కృషి చేస్తానన్నారు. మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించే బాధ్యతలు చేపట్టనున్నట్లు తెలిపారు. గ్రీన్ బోర్డ్ ఛైర్మన్‌గా అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు - మిగతా3లో




## శాంతియుత పరిష్కారానికి ఇరుదేశాలు అంగీకారం

- భారత్-చైనా సరిహద్దు వివాదం
- సరిహద్దు ఒప్పందంపై భారత్-చైనా చర్చలు
- త్వరలోనే సానుకూల ఫలితాలు- భారతవిదేశాంగ శాఖ వెల్లడి
- సరిహద్దులను గుర్తించే ప్రక్రియలో వేలైనంత త్వరగా మంచి ఫలితాలు సాధించాలని ఇరుదేశాలు నిర్ణయించాయి

## డబ్బుతో గెలవాలని చూసేవారికి

# ఓటమి తప్పదు

- టీడీపీ శిక్షణా తరగతుల ట్రైనర్స్‌తో సమావేశమైన ముఖ్యమంత్రి చంద్రబాబు
- 'గొడ్డలి పార్టీ' దుష్ప్రచారాన్ని కార్యకర్తలే తిప్పికొట్టాలని పిలుపు
- రాష్ట్రంలో గత ప్రభుత్వం అన్ని వర్గాలను మోసం చేసిందన్న సీఎం
- స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి విజయమే లక్ష్యంగా పనిచేయాలని దిశానిర్దేశం
- పదవులు తీసుకుని పనిచేయని వారిని తప్పిస్తామని హెచ్చరిక



**అమరావతి**

మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం ముఖ్యమంత్రి చంద్రబాబు పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పార్టీ శిక్షణా తరగతుల ట్రైనర్స్‌తో సమావేశమై వారికి ప్రశంసాపత్రాలు అందించి అభినందించారు. అనంతరం యూనిట్ ఇంఛార్జ్‌లతో 'కాఫీ కబుర్లు' కార్యక్రమంలో పాల్గొని పార్టీ భవిష్యత్ కార్యాచరణపై కీలక దిశానిర్దేశం చేశారు. స్థానిక ఎన్నికలు వస్తున్నాయని, పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఎన్ని ఒడిదొడుకులు ఎదురైనా పార్టీ ముందుకు సాగుతోందంటే కార్యకర్తల బలమే కారణమని చంద్రబాబు ప్రశంసించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి విజయదుందుభి మోగించాలని ఆకాంక్షించారు. రాష్ట్ర స్థాయి నుంచి క్షేత్రస్థాయి వరకు కూటమి నేతలు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలని, కూటమి అధికారంలో ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని స్పష్టం చేశారు. ప్రజలతో సత్సంబంధాలు ఉన్నవారే ఎన్నికల్లో గెలుస్తారని, డబ్బుతో గెలవాలని చూసేవారికి ఓటమి తప్పదని హితవు పలికారు. - మిగతా3లో



## నేపాల్‌లో 579 మంది మృతి

- కిలో మీటర్ల దూరం కొట్టుకువచ్చిన మృతదేహాలు
- 1924 మంది గల్లంతు
- రసువా జిల్లాలో కొన్ని అడుగుల ఎత్తున మొదలైన వరద, బురద ప్రవాహం
- దిగువకు ప్రవహించి పలు జిల్లాల్లో బీభత్సం
- పలు భవనాలు పేకమేడల్లా కూలిపోయాయి
- వాహనాలు కాగితపు పడవల్లా కొట్టుకుపోయాయి
- టిబెట్‌లోనూ వరద భారీ విధ్వంసం సృష్టించింది. భవనాలకు భవనాలే నేలమట్టమయ్యాయి.

## చైనాలో భూకంపం



- రిక్టర్‌స్కేల్‌పై 5.1 తీవ్రతతో నమోదు
- నేపాల్‌లో మరో హెచ్చరిక జారీ
- చైనాలోని సిచువాన్ ప్రావిన్స్‌లో భూకంపం
- భూమికి 13 కి.మీ. లోతులో ప్రకంపనలు
- వరద ప్రవాహం పెరిగే అవకాశం
- రెస్క్యూ టీమ్‌ను వెనక్కి రప్పిస్తున్న అధికారులు

## వైఎస్ఆర్‌సీపీ నేతల

# మాస్టర్ ప్లాన్లు

## సహాయక చర్యలకు అత్యంత ప్రాధాన్యత

- నెల జీతం విరాళంగా ఇచ్చిన నేపాల్ మంత్రులు
- నేపాల్‌లో వరద సహాయక చర్యలపై విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ సమీక్ష
- నేపాల్ వరదల బాధితులను ఆదుకునేందుకు ప్రధాని, మంత్రుల కీలక నిర్ణయం



- తమ వారసులను పూర్తిస్థాయి రాజకీయల్లోకి రంగప్రవేశం చేయించి, వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేయడమే వీరి అసలు ఎజెండా
- ఇప్పుడు బొత్స దృష్టి తర్వాతి తరంపై పడిందనే ప్రచారం గట్టిగా సాగుతోంది
- తన కుమార్తెను వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బరిలోకి దించి, విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ పీఠంపై కూర్చోబెట్టాలని బొత్స సత్యనారాయణ వ్యూహాత్మకంగా అడుగులు

**విశాఖపట్టణం**

ఉత్తరాంధ్ర రాజకీయం ఎప్పుడూ కుల సమీకరణాలు, బలమైన కుటుంబాల ఆధిక్యత చుట్టూనే తిరుగుతుంటుంది. ముఖ్యంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో అత్యంత కీలక పాత్ర పోషించిన సీనియర్ నేతలు బొత్స సత్యనారాయణ, ధర్మాన ప్రసాదరావు, ధర్మాన కృష్ణదాస్ వంటి దిగ్గజాలు ప్రస్తుతం ఒకే రకమైన రాజకీయ ప్రాధాన్యతతో అడుగులు వేస్తున్నారు. రాష్ట్రంలో పార్టీ ప్రతిపక్షంలో ఉన్న తరుణంలో.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను వేదికగా చేసుకుని, తమ వారసులను పూర్తిస్థాయి రాజకీయల్లోకి రంగప్రవేశం చేయించి, వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేయడమే వీరి అసలు ఎజెండాగా కనిపిస్తోందనే విశ్లేషణలు ఊపందుకున్నాయి. విజయనగరం జిల్లాలో బొత్స కుటుంబానిది దశాబ్దాల రాజకీయ ప్రస్థానం. బొత్స సత్యనారాయణ భార్య, సోదరులు ఇప్పటికే ప్రజాప్రతినిధులుగా పనిచేసిన అనుభవం ఉంది. అయితే, ఇప్పుడు బొత్స దృష్టి తర్వాతి తరంపై పడిందనే ప్రచారం గట్టిగా సాగుతోంది. తన కుమార్తెను వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బరిలోకి దించి, విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ పీఠంపై కూర్చోబెట్టాలని బొత్స సత్యనారాయణ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నట్లు పార్టీ వర్గాల్లో టాక్ నడుస్తోంది. - మిగతా3లో

## 24 గంటలు తాగునీటి సరఫరా



- ఒంగోలుకు 24 గంటలపాటు తాగునీటి సరఫరా దిశగా కీలక అడుగులు
- రంగరాయుడుచెరువు వద్ద తాగునీటి ప్రాజెక్టు పనులు ప్రారంభించిన లోకేశ్
- 51,340 హౌస్ సర్వీస్ కనెక్షన్లతో ప్రతి ఇంటికీ తాగునీరు ఇచ్చేలా ప్రణాళిక
- ఒంగోలు రాజసం ఉట్టిపడేలా ఒంగోలు గిత్త విగ్రహావిష్కరణ
- ఒంగోలు మున్సిపాలిటీ 150 ఏళ్ల వేడుకల్లో మంత్రి లోకేశ్

**హైదరాబాద్**

ఒంగోలు మున్సిపాలిటీ ఏర్పడి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నగరంతో ప్రత్యేక అనుబంధం ఉన్న 20 మంది ప్రముఖుల విగ్రహాలను మంత్రి లోకేశ్ ఆవిష్కరించారు. అనంతరం నియోజకవర్గంలోని రంగరాయుడు చెరువులో అమృత్ 2.0 పథకం కింద తాగునీటి ప్రాజెక్టును మంత్రి నారా లోకేశ్ ప్రారంభించారు. ఒంగోలు నగర ప్రజలకు 24 గంటలు తాగునీటిని అందించే దిశగా 424.42 కోట్ల రూపాయలతో రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్ట్‌ను చేపట్టింది. ప్రాజెక్టులో భాగంగా ఒంగోలు నగరంలోని మొత్తం 35 డిస్ట్రిబ్యూషన్ జోన్లను రీ-జోనింగ్ చేసి, 605.30 - మిగతా3లో

# అప్పుడు ముద్దు... ఇప్పుడు వద్దా...

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో స్థానిక సంస్థల ఎన్నికల సమయం దగ్గర పడింది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి స్థానిక ఎన్నికల్లో ఏకగ్రీవాలు అసలు వద్దు.. ప్రతీ చోటా పోటీకి దిగి తీరాల్సిందే అంటూ ఆయన పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఎక్కడైనా ఏకగ్రీవాలు అయితే వచ్చే ఎన్నికల్లో టిక్కెట్లు ఇవ్వనని తేల్చేశారు. ఇదే జగన్ గతంలో అధికారంలో ఉన్న సమయంలో జరిగిన స్థానిక పోరులో సరికొత్త రికార్డు స్థాయిలో ఏకగ్రీవాలు నమోదు కావడం, ఇప్పుడు దానికి భిన్నంగా ఆయన వ్యాఖ్యానించడమే దీనికి ప్రధాన కారణం.వైసీపీ పాలనా కాలంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల గణాంకాలను పరిశీలిస్తే ఏకగ్రీవాల హవా ఎంతలా సాగిందో అర్థమవుతుంది. ఆనాడు రాష్ట్రంలో మొత్తం 660 జెడ్పీటీసీ స్థానాలకు గాను ఏకంగా 126 స్థానాలు పోటీ లేకుండానే ఏకగ్రీవమయ్యాయి. ఇక ఎంపీటీసీల విషయానికొస్తే మొత్తం 9,696 స్థానాలకు ఎన్నికలు ప్రకటిస్తే, రికార్డు స్థాయిలో 2,371 స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. వీటిలో 2,271కి పైగా స్థానాలను అధికారంలో ఉన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీయే సొంతం చేసుకుంది. 2021 స్థానిక పోరులో పంచాయతీల నుంచి కార్పొరేషన్ల వరకు వేల స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. కానీ నేడు ప్రతిపక్షంలోకి రాగానే జగన్ ఏకగ్రీవాలకు స్వస్తి పలికి ఓటింగ్ జరగాల్సిందే అని పట్టుబట్టడం రాజకీయ శైలిలోని వ్యూహాత్మక మార్పును సూచిస్తోంది.గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు నాటి అధికార పార్టీ ఏకగ్రీవాల దిశగా వేగంగా అడుగులు వేసింది. నాలుగు విడతల్లో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో మొత్తం 13,097 పంచాయతీలకు గాను 2,196 పంచాయతీలు, అలాగే 1,31,325 వార్డులకు గాను 47,400 కంటే ఎక్కువ వార్డు స్థానాలు ఏకగ్రీవంగా ముగిశాయి. ఇక పట్టణ స్థానిక సంస్థల్లో చూస్తే.. 11 కార్పొరేషన్లు, 75 మున్సిపాలిటీలు మరియు నగర పంచాయతీల్లోని మొత్తం 2,711 వార్డులలో 590 వార్డులు ఏకగ్రీవమయ్యాయి. ముఖ్యంగా చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్‌లోని 50 డివిజన్లలో 37 డివిజన్లు, కడప కార్పొరేషన్ పరిధిలోనూ సింహభాగం ఏకగ్రీవాలు అయ్యాయి.ఇప్పుడు వైఎస్ జగన్ ఏకగ్రీవాలు వద్దు



అని చెప్పడం వెనుక ఉన్న అసలు పొలిటికల్ ట్రిక్స్ స్పష్టంగా కనిపిస్తోంది. సాధారణంగా స్థానిక ఎన్నికల్లో అధికారంలో ఉన్న పార్టీకే ఏకగ్రీవాలు చేసుకునేందుకు ఎక్కువ అనుకూల పరిస్థితులు ఉంటాయి. అధికార యంత్రాంగం, పోలీసు వ్యవస్థతో పాటు స్థానిక ప్రభావం కూటమి వైపు ఉండే అవకాశం ఉంది కాబట్టి.. ఈ సమయంలో ఏకగ్రీవాలకు మొగ్గు చూపితే ప్రత్యర్థి పార్టీలే మెజారిటీ స్థానాలను పోటీ లేకుండా కైవసం చేసుకుంటాయనే ముందస్తు అంచనా జగన్‌లో ఉంది. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు క్షేత్రస్థాయి కేడర్‌ను యాక్టివ్‌గా ఉంచడం అత్యంత ముఖ్యం. ఏకగ్రీవాలకు ఒప్పుకుంటే గ్రామాల్లో పార్టీ కార్యకర్తలు నిరాశకు గురవుతారు. ఓటింగ్ వరకు వెళ్తేనే అధికార కూటమిని నిలదీసే అవకాశం లభించడమే కాకుండా, రాబోయే రోజుల్లో కేడర్‌లో ఉత్సాహం నింపవచ్చని జగన్ భావిస్తున్నారు. అందుకే ఏకగ్రీవాల ప్రక్రియను నిరోధించడం ద్వారా కూటమికి సులువైన విజయం దక్కకుండా అడ్డుకోవాలనేది వైసీపీ వ్యూహం.ఈ నిర్ణయంలో ఒక రాజకీయ వైరుధ్యం కూడా కనిపిస్తోంది. తమ హయాంలో ఏకగ్రీవాలు జరిగినప్పుడు వాటిని సంక్షేమ పాలనకు ప్రజలు ఇచ్చిన మద్దతు అని సమర్థించుకున్న వైసీపీ నేతలు.. ఇప్పుడు మాత్రం ఏకగ్రీవాలు జరిగితే అది అక్రమమే, బెదిరింపుల వల్లే జరుగుతోంది అనే ప్రచారం చేయడానికి సిద్ధమవ్వాల్సి వస్తోంది. ఏది ఏమైనా.. అధికారంలో ఉన్నప్పుడు ఏకగ్రీవాలను ప్రోత్సహించడం, ప్రతిపక్షంలోకి రాగానే వాటిని వ్యతిరేకించడం అనేది ఏపీ రాజకీయాల్లో సుదీర్ఘకాలంగా వస్తున్న అధికార-ప్రతిపక్షాల పాత ఫార్ములానే అని చెప్పవచ్చు.చేయడానికి సిద్ధమవ్వాల్సి వస్తోంది. ఏది ఏమైనా.. అధికారంలో ఉన్నప్పుడు ఏకగ్రీవాలను ప్రోత్సహించడం, ప్రతిపక్షంలోకి రాగానే వాటిని వ్యతిరేకించడం అనేది ఏపీ రాజకీయాల్లో సుదీర్ఘకాలంగా వస్తున్న అధికార-ప్రతిపక్షాల పాత ఫార్ములానే అని చెప్పవచ్చు.

# పాపం... మోపీదేవి...

**గుంటూరు :** మాజీ మంత్రి మోపిదేవి వెంకటరమణ పరిస్థితి రెండిటికీ చెడ్డ రేవడిగా మారింది. ఇటు పార్టీ మారినా ప్రయోజనం లేదు. ఏ పదవి లేకుండానే ఏళ్లు గడచిపోతున్నాయి. రాజ్యసభ పదవిని వదులుకుని మరీ వైసీపీ నుంచి బయటకు వచ్చిన మోపిదేవి వెంకటరమణ తన రాజకీయం పతనాన్ని తానే కొనితెచ్చుకున్నట్లయింది. గత కొన్నేళ్ల నుంచి మోపిదేవి గురించి ఊసే వినిపించడం లేదు. రాజ్యసభ సభ్యుడిగా ఉండాల్సిన మోపిదేవి వెంకటరమణ రాజీనామా చేసినా ఎమ్మెల్సీలు ఖాళీ అవుతున్నా ఆయనకు అవకాశం దక్కడం లేదు. రానున్న కాలంలో పదవి దక్కుతుందన్న గ్యారంటీ కూడా ఏమీ లేదు. ఎందుకంటే టీడీపీలోనే అనేక మంది పదవుల కోసం ఆశావహులు సుదీర్ఘకాలం నుంచి ఎదురు చూస్తున్నారు. దీంతో మోపిదేవి వెంకటరమణ కు ఈ టర్మ్ లో పదవి దక్కే అవకాశం లేదన్నది వాస్తవం. అయితే ఆయన ఇటీవల కాలంలో పూర్తిగా మౌనంగా ఉంటున్నారు. వైసీపీ హయాంలో ఎమ్మెల్యేగా ఓటమి పాలయినా జగన్ తన కేబినెట్ లో చోట కల్పించారు. ఎమ్మెల్సీని చేసి మరీ మోపిదేవి వెంకటరమణ ను మంత్రివర్గంలో స్థానం కల్పించారు. తర్వాత శాసనమండలి రద్దు ప్రతిపాదన చేయడంతో మంత్రి పదవి నుంచి తప్పించి మోపిదేవిని రాజ్యసభకు పంపారు. అయితే 2024 లో వైసీపీ ఓటమి తర్వాత ఎవరూ ఊహించని విధంగా మోపిదేవి వెంకటరమణ వైసీపీని వీడటం చర్చనీయాంశమైంది. ఇంకా పదవీ కాలం ఉన్నప్పటికీ తన పదవిని వదులుకున్న మోపిదేవి వెంకటరమణకు టీడీపీ ప్రభుత్వం ఇప్పటి వరకూ ఎలాంటి పదవి ఇవ్వలేదు. ఇక నియోజకవర్గంలోనూ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఉండటంతో అక్కడ మోపిదేవి సాధారణ కార్యకర్తగానే మారిపోయి ఉండాల్సి వచ్చింది. అసలు పార్టీ ఎందుకు మారారు? ఏం సాధించారు? అన్న ప్రశ్నకు ఆయన



నుంచి సమాధానం మాత్రం లేదు.ఇప్పటి వరకూ చాలా ఎమ్మెల్సీ పోస్టులు భర్తీ అయినా అందులో మోపిదేవి పేరు కనిపించలేదు. మోపిదేవి వెంకటరమణ సైకలెక్కి ఇప్పుడు బాధపడితే ప్రయోజనం ఏముంటుంది? అని ఆయన అనుచరులే ప్రశ్నిస్తున్నారు. అనేక రాజకీయ పరిణామాల నేపథ్యంలో మోపిదేవి వెంకటరమణ లాంటి సీనియర్ నేతలు పార్టీలు మారడం వల్ల రెండు వైపులా భిన్నమైన చర్చలు జరుగుతుంటాయి.ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో మోపిదేవి వెంకటరమణ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరిన సందర్భంలో, కొందరు ఆయన నిర్ణయాన్ని విమర్శిస్తూ చేసిన వ్యాఖ్యలు నిజమయ్యేలా కనిపిస్తున్నాయి. .ఈ రాజకీయ పరిణామాలు లేదా మోపిదేవి వెంకటరమణ గారి ప్రస్తుత రాజకీయ పాత్ర ఎలాంటి స్పష్టత లేదు. ప్రస్తుతం ఏ పదవి లేకుండా మోపిదేవి వెంకటరమణ విశ్రాంతి తీసుకోవడం తప్ప ఆయన చేసిందేమీ ఉండదన్న వ్యాఖ్యలు కొంత ఘాటుగానే వినిపిస్తున్నా అందులో మాత్రం నిజం ఉందంటున్నారు.

తీసుకోవడం తప్ప ఆయన చేసిందేమీ ఉండదన్న వ్యాఖ్యలు కొంత ఘాటుగానే వినిపిస్తున్నా అందులో మాత్రం నిజం

# ఫినిషింగ్ దశకు కడప స్టార్టప్ హబ్

**కడప :** రాయలసీమ ప్రాంతంలో ఐటీ, సాంకేతిక రంగాల ముఖచిత్రాన్ని మార్చేందుకు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించిన కడప స్టార్టప్ హబ్ నిర్మాణ పనులు దాదాపు పూర్తయ్యాయి. ఇప్పటివరకు హైదరాబాద్, బెంగళూరు, చెన్నై వంటి మహానగరాలకే పరిమితమైన స్టార్టప్ సంస్కృతిని రాయలసీమ యువతకు అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా ఇది రూపుదిద్దుకుంది. స్థానిక నిరుద్యోగ యువత ఉన్నత చదువుల అనంతరం ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లే అవసరం లేకుండా, ఇక్కడే కొత్త ఆవిష్కరణలు, వ్యాపారాలు ప్రారంభించేందుకు ఇది అద్భుత వేదికగా నిలవనుంది. అత్యాధునిక మౌలిక సదుపాయాలతో సిద్ధమైన ఈ భవనాన్ని త్వరలోనే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ప్రారంభించేందుకు కడప జిల్లా యంత్రాంగం వేగంగా సన్నాహాలు చేస్తోంది.ఉద్యోగాల కోసం ఆశించే స్థాయి నుంచి ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలి.. ప్రతి ఇంటి నుంచి ఒక పారిశ్రామికవేత్త రావాలి" అన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దూరదృష్టికి అనుగుణంగా జిల్లా పాలనా యంత్రాంగం ఈ ప్రాజెక్టును ఆకృతి చేసింది. స్టార్టప్ కడప పేరుతో పిలిచే ఈ ప్రతిష్టాత్మక హబ్‌ను ఖ4 మోడల్‌లో రూపొందించారు. ఐఐటీలు, ఐఐఎంల నిపుణులు, గ్లోబల్ టెక్ కంపెనీల అధిపతులతో విద్యార్థులు , ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు మెంటార్‌షిప్ ఇచ్చేలా దీనికి శ్రీకారం చుట్టారు.ఈ స్టార్టప్ హబ్ నిర్మాణాన్ని కడప జిల్లా యంత్రాంగం



కడపలో నిర్మించిన స్టార్టప్ హబ్

పర్యవేక్షణలో ప్రైవేట్, ప్రభుత్వ భాగస్వామ్యంతో శరవేగంగా పూర్తి చేశారు. మొత్తం రూ. 12 కోట్ల అంచనా వ్యయంతో 30,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉ+3 ఆకృతిలో ఈ భవనాన్ని నిర్మించారు. ఈ ప్రాజెక్టు నిధుల కోసం కేంద్ర ప్రభుత్వ పరిధిలోని నీతి ఆయోగ్ రూ. 3 కోట్లు మంజూరు చేయగా, ప్రముఖ మౌలిక వసతుల సంస్థ షిర్డీ సాయి ఎలక్ట్రికల్స్ తమ ఆూఖీ నిధుల కింద రూ. 4 కోట్లు ఆర్థిక సహాయం అందించింది. మిగిలిన నిధులను జిల్లా యంత్రాంగం సేకరించి నిర్మాణాన్ని పూర్తి చేసింది.ఈ భవనంలో ఒకేసారి 400 మందికి పైగా పనిచేసుకునేలా ప్లగ్ అండ్ ప్లే వర్కింగ్ స్పేస్ వసతిని కల్పించారు. సరికొత్త బిజినెస్ ఐడియాతో వచ్చే యువతకు హై-స్పీడ్ ఇంటర్నెట్, ప్రొటోటైపింగ్ ల్యాబ్‌లు, లీగల్, ఫైనాన్షియల్ సలహాలతో పాటు ఫండింగ్ సమకూర్చే గ్లోబల్ వెంచర్ క్యాపిటలిస్టులను కూడా ఇక్కడికి అనుసంధానిం చనున్నారు. కడపను ఐటీ, ఆవిష్కరణల నిలయంగా మార్చే దిశగా ఈ భవన ప్రారంభోత్సవం సరికొత్త మైలురాయిగా నిలవనుందని స్థానిక పారిశ్రామిక వర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.జగన్ ఎప్పుడూ కడపకు ఐటీ గురించి ఆలోచించలేదు.. ఫిష్ మార్టుల గురించి మాత్రమే గొప్పగా చెప్పేవారు. అందుకే కనీసం క్రెడిట్ తీసుకునేందుకు ఒక్క శాతం కూడా చాయిస్ లేకుండా పోయింది. గొప్పగా చెప్పేవారు. అందుకే కనీసం క్రెడిట్ తీసుకునేందుకు ఒక్క శాతం కూడా చాయిస్ లేకుండా పోయింది.

## డబ్బుతో గెలవాలని చూసేవారికి ఓటమి తప్పదు

-మొదటిపేజీ తరువాయి

పార్టీకి శిక్షణ ఇవ్వడం అనేది అత్యంత కీలకమైన కార్యక్రమమని ముఖ్యమంత్రి తెలిపారు. పార్టీ విలువలు, సిద్ధాంతాలను నూతన నాయకత్వానికి అందించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని స్పష్టం చేశారు. క్షేత్రస్థాయి అనుభవం, పార్టీ భావజాలంపై పూర్తి అవగాహన ఉన్నవారితోనే శిక్షణ ఇప్పిస్తున్నామని, దీనివల్ల సిద్ధాంతాలు క్షేత్రస్థాయిలోకి వెళుతున్నాయని వివరించారు. నేతలు, కార్యకర్తలు ఎప్పటికప్పుడు సమకాలీన అంశాలపై అధ్యయనం చేస్తూ, ప్రజలతో మమేకమవ్వాలని సూచించారు. సొంతంగా పత్రిక, ఛానల్ పెట్టుకుని దుష్ప్రచారాలు చేస్తున్న 'గొడ్డలి పార్టీ' విధానాలను కార్యకర్తలే తిప్పికొట్టాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. మీడియాను అడ్డం పెట్టుకుని చేస్తున్న అసత్య ప్రచారాలను వాస్తవాలతో ప్రజలకు వివరించాలని కోరారు. గొడ్డలి పార్టీగా తాను అభివర్ణించిన పార్టీ అధ్యక్షుడి వల్లే రాష్ట్రంలో అధికారులు, పారిశ్రామికవేత్తలు జైళ్లకు వెళ్లారని, దేశ రాజకీయ చరిత్రలోనే ఒక నాయకుడి వల్ల ఇలా జరగడం ఇదే ప్రథమమని తీవ్రంగా విమర్శించారు.

రాజకీయాలను అడ్డం పెట్టుకుని పారిశ్రామికవేత్తలను బెదిరించి, సొంత కంపెనీలలో పెట్టుబడులు పెట్టించారని ఆరోపించారు. నేరాలు చేయించి, వాటిని అలవాటుగా మార్చి, ఆ నేరాలే మెడకు చుట్టుకుంటాయనే సమయంలో వారిని అంతం చేయడమే ఆ పార్టీ విధానమని, ఇలాంటి వారి వ్యక్తిత్వాలను ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్యం చేయాలని సూచించారు. గత ప్రభుత్వం మద్యపాన నిషేధం, సీపీఎస్ రద్దు, జాబ్ క్యాలెండర్ వంటి హామీలతో ప్రజలను మోసం చేసిందని, 2019-24 మధ్య కాలంలో ఏకంగా 9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై తీవ్ర భారం మోపిందని గుర్తు చేశారు. కార్యకర్తల సంక్షేమం గురించి ఆలోచించే ఏకైక పార్టీ టీడీపీ అని, పదవులు తీసుకుని పనిచేయని వారి స్థానంలో కొత్తవారికి అవకాశం కల్పిస్తామని ఆయన స్పష్టం చేశారు.

## పచ్చదనాన్ని పెంచేందుకు అన్ని చర్యలు తీసుకుంటాం

-మొదటిపేజీ తరువాయి

నాగబాబు ధన్యవాదాలు తెలిపారు. గ్రీనరీ మీద నాకు చాలా ఆసక్తి ఉంటుంది. నేను ముందు నుంచీ మొక్కలు నాటడం కోసం కార్యక్రమాలు నిర్వహించేవాడ్ని. పవన్ కల్యాణ్‌కు కూడా పర్యావరణం, పచ్చదనం అంటే ఇష్టం. మా ఇద్దరి ఆలోచనలు ఇక్కడ కలుస్తాయి. రాష్ట్రాన్ని హరితహారంగా మార్చడమే మా బాధ్యత. ఇంతకు ముందు నాకు సంతోషాన్ని ఇస్తుంది కాబట్టి మొక్కలు నాటడం, ప్రకృతి కాపాడటంలో ముందున్నాను. ఇకపై బాధ్యతగా ఈ పని చేస్తా. ఇది నాకెంతో సంతృప్తినిస్తుందని ఆశిస్తున్నాను.' సీఎం అభినందనలు: ముఖ్యమంత్రి చంద్రబాబుని మర్యాదపూర్వకంగా ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబు కలిశారు. నేడు ఏపీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఛైర్మన్‌గా బాధ్యతలు తీసుకున్న అనంతరం సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రిని సతీసమేతంగా కలిశారు. ఈ సందర్భంగా నాగబాబును సత్కరించి సీఎం చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు.

## 24 గంటలు తాగునీటి సరఫరా

-మొదటిపేజీ తరువాయి

కిలోమీటర్ల పొడవున తాగునీటి పంపిణీ నెట్‌వర్క్ అభివృద్ధి చేశారు. దీని ద్వారా 51,340 హౌస్ సర్వీస్ కనెక్షన్లు ఏర్పాటు చేయడం ద్వారా ప్రతి ఇంటికీ మెరుగైన తాగునీటి సరఫరా అందనుంది. నగరంలో నీటి సరఫరా వ్యవస్థను ఆధునీకరించి, ప్రజలకు నిర్ణీత సమయాల్లో మాత్రమే కాకుండా 24 గంటలూ తాగునీరు అందుబాటులో ఉండేలా చేయడం ఈ ప్రాజెక్ట్ ప్రధాన ఉద్దేశం. పెరుగుతున్న ఒంగోలు నగర అవసరాలను దృష్టిలో ఉంచుకుని సమర్థవంతమైన, స్థిరమైన నీటి సరఫరా వ్యవస్థను ఏర్పాటు చేశారు.

రాడిసన్ హోటల్‌కు భూమిపూజ

ప్రకాశం జిల్లా అభివృద్ధిలో మరో కీలక ముందడుగు పడింది. సంతనూతలపాడు నియోజకవర్గం నాగులుప్పలపాడు మండలం చదలవాడ గ్రామంలో 100 కోట్ల రూపాయల పెట్టుబడితో నిర్మించనున్న రాడిసన్ హోటల్‌కు రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్? భూమిపూజ చేశారు. రవిశంకర్ గ్రూప్, రవిప్రియ హాస్పిటాలిటీస్ సంయుక్త భాగస్వామ్యంతో నిర్మించనున్న ఈ హోటల్ ఒంగోలు పరిసర ప్రాంతాల్లో తొలి 5-స్టార్ హోటల్‌గా నిలవనుంది. 151 లగ్జరీ గదులు, రెస్టారెంట్, బార్, స్విమ్మింగ్ పూల్, స్పా, ఫిట్‌నెస్ సెంటర్‌తో పాటు కార్పొరేట్ సమావేశాలు, వివాహాలు, సదస్సుల కోసం భారీ బ్యాంకెట్ హాళ్లు ఏర్పాటు చేయనున్నారు. ఎన్‌హెచ్-16కు సమీపంలో ఏర్పాటు కానున్న ఈ ప్రాజెక్టు ద్వారా బిజినెస్, టూరిజం రంగాలకు ఊతం లభించడంతో పాటు స్థానిక యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దక్కనున్నాయి. కార్యక్రమం అనంతరం మంత్రి లోకేశ్? కార్యకర్తలు, అభిమానులతో ఆత్మీయంగా పలకరించి అర్జీలు స్వీకరించారు

## వైఎస్ఆర్‌సీపీ నేతల మాస్టర్ ప్లాన్లు


-మొదటిపేజీ తరువాయి




స్థానిక పోరు ద్వారా సీటు ఖాయం చేసుకుంటే.. భవిష్యత్తులో అసెంబ్లీ లేదా పార్లమెంట్ స్థానాలకు ఆమెను సులువుగా తీసుకురావచ్చనేది బొత్స ప్లాన్. పార్టీ అధికారాన్ని కోల్పోయిన సమయంలో కేడర్‌ను కాపాడుకోవడంతో పాటు, తమ సొంత వారసులకు స్థానిక సంస్థల ద్వారా అధికారిక గుర్తింపు తీసుకురావడం సీనియర్ నేతలకు రెండు రకాలుగా కలిసివచ్చే అంశం. ఇక శ్రీకాకుళం జిల్లా రాజకీయాలను శాసిస్తున్న ధర్మాన సోదరుల రూట్ కూడా ఇంచుమించు ఇదే దారిలో సాగుతోంది. ధర్మాన ప్రసాదరావు తన కుమారుడు ధర్మాన రామ్‌మనోహర్ నాయుడిని, కృష్ణదాస్ తన కుమారుడు కృష్ణ చైతన్యను ఇప్పటికే నియోజకవర్గ స్థాయి కార్యక్రమాల్లో చురుగ్గా తిప్పుతున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఎదురైన ఓటమి తర్వాత.. కుమారులను ప్రజల్లోకి నేరుగా తీసుకెళ్లడానికి స్థానిక ఎన్నికల కంటే మంచి అవకాశం మరొకటి ఉండదని ధర్మాన సోదరులు భావిస్తున్నారు. జెడ్పీటీసీ లేదా కార్పొరేషన్ స్థాయి పోటీల ద్వారా వీరిని క్షేత్రస్థాయికి అలవాటు చేయాలని చూస్తున్నారు.ఈ పరిణామాల వెనుక ఉన్న అసలు పొలిటికల్ ట్విస్ట్ ఏమిటంటే.. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సొంత పార్టీని నడిపించడం కంటే, తమ కుటుంబ రాజకీయ వారసత్వం చేజారిపోకుండా చూసుకోవడానికే ఈ సీనియర్లు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారు. అధికారం చేతిలో లేని సమయంలో పార్టీ తరఫున గట్టిగా పోరాడే కంటే, స్థానిక ఎన్నికల రూపంలో వచ్చిన అవకాశాన్ని వాడుకుని తమ వారసులకు ప్రజాప్రతినిధి ముద్ర వేస్తే, భవిష్యత్తులో అధికార మార్పిడి జరిగినప్పుడు సులువుగా స్థిరపడవచ్చనేది వీరి ఆలోచన. ఈ వారసత్వ రాజకీయాల ఎత్తుగడలకు క్షేత్రస్థాయిలో అనేక సవాళ్లు ఎదురయ్యే అవకాశం ఉంది. ప్రస్తుతం రాష్ట్రంలో టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి బలంగా ఉంది. అధికారంలో ఉన్న కూటమి స్థానిక ఎన్నికల్లో తమ ఆధిపత్యాన్ని నిలబెట్టుకోవడానికి శతవిధాలా ప్రయత్నిస్తుంది. ఈ పరిస్థితుల్లో సీనియర్లు తమ ప్రభావంతో వారసులను గెలిపించుకోవడం అనుకున్నంత తేలికైన విషయం కాదు. పైగా వైసీపీలోని ద్వితీయ శ్రేణి నాయకులు, సుదీర్ఘకాలంగా పార్టీని నమ్ముకున్న కేడర్ ఈ వారసత్వ నిర్ణయాలను ఎంతవరకు ఆమోదిస్తారనేది ప్రశార్థకమే.ఉత్తరాంధ్ర వైసీపీ సీనియర్లు బొత్స, ధర్మాన సోదరులకు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు కేవలం పార్టీ ఉనికిని చాటుకునే పోరాటం మాత్రమే కాదు. తమ రాజకీయ వారసుల భవిష్యత్తును నిర్ణయించే అగ్నిపరీక్ష . తమ బలాన్ని ఉపయోగించి వారసులను స్థానిక పీఠాలపై కూర్చోబెట్టి పొలిటికల్ రీ-లాంచ్ చేస్తారా లేక అధికార కూటమి ధాటికి డిఫెన్స్‌లో పడతారా అనేది వేచి చూడాలి.ఉనికిని చాటుకునే పోరాటం మాత్రమే కాదు. తమ రాజకీయ వారసుల భవిష్యత్తును నిర్ణయించే అగ్నిపరీక్ష . తమ బలాన్ని ఉపయోగించి వారసులను స్థానిక పీఠాలపై కూర్చోబెట్టి పొలిటికల్ రీ-లాంచ్ చేస్తారా లేక అధికార కూటమి ధాటికి డిఫెన్స్‌లో పడతారా అనేది వేచి చూడాలి.

# నియోజకవర్గంలో పలు వివాహ వేడుకలకు హాజరైన బీటెక్ రవి

## -నూతన వధూవరులను ఆశీర్వదించిన టిడిపి ఇన్చార్జ్





పులివెందుల కదిలించే వార్త ఆగస్టు 28

పులివెందుల నియోజకవర్గంలో పలు వివాహ వేడుకలు ఘనంగా జరిగాయి ఈ వివాహ వేడుకలకు ఆయా వివాహ బంధుమిత్రుల శ్రేయోభిలాషుల ఆహ్వాన మేరకు పులివెందుల టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి,హాజరై నూతన వధూవరులను నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని వారి దాంపత్య జీవితం సంతోషంగా తాగాలని ఆకాంక్షిస్తూ ఆశీర్వచనాలు అందించారు. అనంతరం ఆయా వివాహ వేడుకల్లో బీటెక్ రవిని పలువురు ఆప్యాయంగా పలకరించగా వారితో కొంత సమయం కేటాయించి వివాహ వేడుకల్లో ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో ఆయా వివాహ బంధుమిత్రులు టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మల్లెలలో 'ఫ్రైడే - డ్రైడే' అవగాహన కార్యక్రమము

## -పరిసరాల పరిశుభ్రతతోనే దోమల నివారణ






తొండూరు కదిలించే వార్త ఆగస్టు 28

తొండూరుమండల పరిధిలోని మల్లెల గ్రామంలో శుక్రవారం నాడు డ్రైడే కార్యక్రమం విస్తృతంగా నిర్వహించారు. జిల్లా అసిస్టెంట్ మలేరియా అధికారి రామ విజయారెడ్డి ఆధ్వర్యంలో ఆరోగ్య సిబ్బంది ఇంటింటా ఫీవర్ సర్వే, లార్వా సర్వే చేపట్టారు. నీటి నిల్వలను పరిశీలించి లార్వా నిర్మూలన కోసం యాంటీ లార్వాల్ ఆపరేషన్ నిర్వహించారు.జిల్లా అసిస్టెంట్ మలేరియా అధికారి రామ విజయారెడ్డి మాట్లాడుతూ:దోమకాటు వల్ల డెంగ్యూ, మలేరియా, చికెన్‌గున్యా, మెదడువాపు వంటి ప్రాణాంతక వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని హెచ్చరించారు.నీటి నిల్వల నివారణ: ప్రతి శుక్రవారం ఇంట్లోని డ్రమ్ములు, కూలర్లు, తొట్లు పూర్తిగా ఖాళీ చేసి ఆరబెట్టాలి.వ్యక్తిగత రక్షణ: పగటిపూట కుట్టే ఎడిస్ దోమల నుంచి రక్షణకు శరీరం పూర్తిగా కప్పే దుస్తులు ధరించాలి, రాత్రివేళల్లో దోమతెరలు వాడాలి.వైద్య చికిత్స: ఎవరికైనా తీవ్రమైన జ్వరం, తలనొప్పి, కంటి వెనుక నొప్పి వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి రక్తపరీక్షలు చేయించుకోవాలని సూచించారు.సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లాడుతూ:దోమలు ఎలా పుడతాయి, వాటి నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై వివరించారు.లార్వా వృద్ధి: వర్షపు నీరు లేదా మంచి నీరు 7 రోజులకు మించి నిల్వ ఉంటే అందులో ఆడ దోమలు గుడ్లు పెట్టి లార్వాగా మారి వేగంగా వృద్ధి చెందుతాయి.పరిసరాల శుభ్రత: ఇళ్ల పరిసరాల్లోని పాత టైర్లు, కొబ్బరి బోండాలు, ప్లాస్టిక్ డబ్బాలు, పగిలిన సీసాలలో నీరు చేరకుండా జాగ్రత్త వహించాలి.నివారణ చర్యలు: మురుగు కాలువల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలని, నిల్వ నీటిపై కిరోసిన్ పిచికారీ చేసి లార్వా దశలోనే దోమలను అంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ సోమేశ్వరి, ఆరోగ్య కార్యకర్తలు సతీష్, అంజలి, ఆశా కార్యకర్తలు జ్యోతి, సరళ తదితరులు పాల్గొన్నారు.

# మరణం అంతం కాదు.. నేత్రదానంతో కొత్త జీవితం ప్రారంభం

## -- మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మీకాంత



పులివెందుల, కదిలించే వార్త ఆగస్టు 28:

జాతీయ నేత్రదాన పక్షోత్సవాల సందర్భంగా పులివెందుల ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో డాక్టర్ అగర్వాల్ నేత్రాలయం మరియు స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో గురువారం నేత్రదాన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నేత్రదానంపై ప్రజలకు అవగాహన కల్పించే గోడపత్రాలను ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మీకాంత, డాక్టర్ జీషిత, డాక్టర్ ప్రసన్న లక్ష్మి,డాక్టర్ రూప,డాక్టర్ సౌజన్య, డాక్టర్ ధర్మతేజ, డాక్టర్ మధుసూదన్, అసిస్టెంట్ డైరెక్టర్ సౌభాగ్య కుమారి, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీకాంత మాట్లాడుతూ, మరణం జీవితానికి అంతం అయినప్పటికీ నేత్రదానం ద్వారా ఇద్దరు అంధులకు వెలుగునిచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు. నేత్రదానం అత్యున్నత మానవతా సేవ అని, ప్రతి ఒక్కరూ తమ కుటుంబ సభ్యులతో చర్చించి నేత్రదానానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ దేశంలో లక్షలాది మంది కార్నియా సమస్యల కారణంగా చూపు కోల్పోయి బాధపడుతున్నారని, నేత్రదాతల సంఖ్య పెరిగితేనే అంధత్వ నిర్మూలన సాధ్యమవుతుందని పేర్కొన్నారు. నేత్రదానంపై ఉన్న అపోహలను తొలగించి ప్రజల్లో అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ, నేత్రదానం ద్వారా మరణానంతరం కూడా ఇద్దరి జీవితాల్లో వెలుగు నింపవచ్చని చెప్పారు. నేత్రదానం చేసిన దాత కుటుంబ సభ్యుల సహకారం వల్లే అంధులకు చూపు ప్రసాదించే అవకాశం కలుగుతోందన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా నేత్రదాన ప్రతిజ్ఞ చేయాలని కోరారు.జాతీయ నేత్రదాన పక్షోత్సవాల సందర్భంగా ఆసుపత్రికి వచ్చే రోగులు, వారి బంధువులు మరియు సిబ్బందికి నేత్రదానం ప్రాముఖ్యత, మరణానంతరం నేత్రాల సేకరణ విధానం, దానం వల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ సూపరింటెండెంట్ కుముదవల్లి, సుజాత, సదానంద, లలిత, ఐసీటీసీ,ఎస్ టీ ఐ కౌన్సిలర్ వెంకటసుబ్బయ్య, బాదల్ వల్లి, ఆసుపత్రి సిబ్బంది, నేత్ర సేకరణ కేంద్రం టెక్నీషియన్ అరవింద్ సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.

# వైఎస్ జగన్ వివాహ వార్షికోత్సవ వేడుకలలో సేవా కార్యక్రమం

## -రోగులకు పల్స్ మెషిన్ల పంపిణీ




పులివెందుల కదిలించే వార్త ఆగస్టు 28 ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి,వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి,వైఎస్ భారతి దంపతుల 30వ పెళ్లిరోజు వేడుకలను పులివెందుల మెడికల్ కాలేజ్ నందు ఘనంగా నిర్వహించారు.కడప జిల్లా చేనేత విభాగం ప్రధాన కార్యదర్శి దాసరి ఈశ్వరయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం రోగుల వైద్య సేవల నిమిత్తం పల్స్ మెషిన్లను పంపిణీ చేశారు.?ఈ సేవా కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ, వైఎస్ జగన్ మోహన్ రెడ్డి దంపతులు ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు. ప్రజాసేవకే అంకితమైన జగనన్న నాయకత్వంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో సింహాద్రిపురం మండల అధ్యక్షుడు దేవిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి,పులివెందుల పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి,వైఎస్సార్సీపీ రాష్ట్ర బీసీ విభాగ ఉపాధ్యక్షులు వరప్రసాద్,మాజీ కౌన్సిలర్ ?పులివెందుల పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్,సింహాద్రిపురం మండల ప్రధాన కార్యదర్శి ?హృశికేశవ రెడ్డి,స్థానిక నాయకులు ఓ.రసూల్,ఎరికల రెడ్డి వీరారెడ్డి,గంగన్న,జనార్దన్ రెడ్డి,నాగరాజు,గంగరాజు, శ్రీకాంత్,విష్ణు,భరత్ ?వీరితో పాటు మెడికల్ కాలేజీ డాక్టర్లు,డిప్యూటీ సూపరింటెండెంట్లు,నర్సింగ్ సిబ్బంది, వైఎస్సార్సీపీ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రక్షాబంధన్

## -సోదరి మారెడ్డి పద్మలలిత రాఖీ కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపిన బిటెక్ రవి





సింహాద్రిపురం కదిలించే వార్త ఆగస్టు 28 రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకొని, సింహాద్రిపురం లోని బీటెక్ రవి స్వగృహంలో పులివెందుల టీడీపీ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి ( బీటెక్ రవి) కి ఆయన సోదరి మారెడ్డి పద్మలలిత రాఖీ కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూఅన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచే ఈ పవిత్రమైన రక్షాబంధన్ పర్వదినం ప్రతి కుటుంబంలో ఆనందాన్ని నింపాలని ఆకాంక్షిస్తూ,రాఖీ కట్టే ప్రతి ఆడపడుచు ముఖంలో చిరునవ్వు వెల్లివిరియాలని, ప్రతి అన్న హృదయంలో ప్రేమాభిమానాలు నిండాలని ఆయన ఆకాంక్షించారు. అన్నాచెల్లెళ్ల మధ్య ఉండే అనుబంధం జీవితాంతం నిలిచే మధురమైన బంధమని తెలిపారు.

# పులివెందుల అర్బన్ సీఐగాఆర్.పురుషోత్తమ రాజు




పులివెందుల కదిలించే వార్త ఆగస్టు 28

పులివెందుల అర్బన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ)గా ఆర్. పురుషోత్తమ రాజు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ విధులు నిర్వర్తించిన సీఐ శ్రీరామ్‌ను పోలీసు ఉన్నతాధికారులు వీఆర్ కు బదిలీ చేయడంతో, ఆయన స్థానంలో పురుషోత్తమ రాజును నియమించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆయన ఉదయమే పోలీస్ స్టేషన్‌లో బాధ్యతలు చేపట్టారు.నూతన సీఐగా బాధ్యతలు చేపట్టిన పురుషోత్తమ రాజుకు గతంలో వైఎస్సార్ కడప జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లలో ఎస్సైగా,సీఐగా పనిచేసిన సుదీర్ఘ అనుభవం ఉంది.పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణకు, నేరాల నియంత్రణకు తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

# భక్తిశ్రద్ధలతో సామూహిక వ్రతాలు





సింహాద్రిపురం కదిలించే వార్త ఆగస్టు 28

సింహాద్రిపురం పంచాయతీ పరిధి నిడివెల్ల గల ప్రముఖ ఆంజనేయ స్వామి ఆలయం లో శుక్రవారం శ్రావణ మాస శుద్ధ పౌర్ణమి నిపురస్కరించు కొని మహిళల చేసామూహిక వరలక్ష్మివ్రతం మరియు సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతంలను ప్రధాన అర్చక స్వామిమధుసూదనరావు వేద మంత్రముల మధ్య నిర్వ హించారు. అంతకు ముందుస్వామి వారిని ప్రత్యేకంగాఅలంకరించి పంచామృత అభిషేకం పూజలు నిర్వ హించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపించేశారు. కసనూరు శివయ్యగారి సాంబశివారెడ్డి కుటుంబ సభ్యులు ఆధ్వర్యం లో భక్తులకు అన్నప్రసాద వితరణ కార్య క్రమం జరిగింది.ఈకార్యక్రమం లో ఆలయ ధర్మ కర్త సాకంలక్ష్మీనారాయణరెడ్డి అధిక సంఖ్యలో భక్తులు తదితరులుపాల్గొన్నారు.

# పౌర్ణమి వెలుగులలో చౌడేశ్వరి దేవి




పులివెందుల కదిలించే వార్త ఆగస్టు 28

పులివెందుల పట్టణంలోని బ్రాహ్మణపల్లి రోడ్డు చౌడమ్మ వీధిలో కొలువైన శ్రీ రామలింగ చౌడేశ్వరి దేవస్థానంలో అమ్మవారికి ప్రీతికరమైన శ్రావణ మాసము శుక్రవారము పౌర్ణమి పురస్కరించుకుని ఉదయస్తమాన ఆలయ ప్రధాన అర్చకులు ప్రవీణ్ స్వామి ఆధ్వర్యంలో అమ్మవారికి సుప్రభాత సేవ విశేష పంచామృతాభిషేకం,కుంకుమార్చన ,మహా మంగళహారతి తదితర పూజా కైంకర్యాలు అనంతరం విశేష అలంకారంలో చౌడేశ్వరి అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు,ప్రత్యేకించి శ్రావణ మాసము శుక్రవారము పౌర్ణమి కావున భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు.ఆలయున ఉదయం 10.30 గంటలకు సామూహిక కుంకుమార్చన పూజలు నిర్వహించారు. సాయంత్రము ఆలయ ప్రాకారోత్సవములో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.అనంతరం దాతల సహకారముతో అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భముగా ఆలయ నిర్వాహకులు రాజేంద్రప్రసాద్ ,అర్చకులు ప్రవీణ్ స్వామి దేవస్థానము ప్రాముఖ్యత ప్రత్యేకత గురించి మాట్లాడుతూ శుక్రవారము లేదా మంగళ వారము పౌర్ణమి అమావాస్య రోజున 108 ప్రదక్షిణములు చేసి అమ్మని వేడుకుంటే కోరిన కోరికలు తప్పకుండా నెరవేరుతాయని భక్తుల నమ్మకము అని తెలిపారు. కుంకుమార్చనలు అభిషేకాలు ఇతర పూజలు చేపించుకోదలచినవారు ఆలయ అర్చకులు మఠం.ప్రవీణ్ స్వామి వారిని సంప్రదించాలని తెలిపారు.ఆలయ ప్రాంగణం మొత్తము అమ్మవారి నామస్మరణతో జై చౌడమ్మ తల్లి అని మార్మోగాయి..ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు ,భక్తదులందరూ పాల్గొన్నారు

# పారిశుధ్య కార్మికులే అసలైన సమాజ సేవకులు

## -వారి సేవలు మరువలేనివి.. బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుష్మ





వేంపల్లె ఆగస్టు 28 (కదిలించే వార్త):

సమాజాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యవంతంగా ఉంచడంలో పారిశుధ్య కార్మికుల పాత్ర ఎంతో కీలకమని బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుష్మ అన్నారు. వారి సేవలను గుర్తిస్తూ రాఖీ పౌర్ణమి సందర్భంగా వేంపల్లెలో పంచాయతీ పారిశుధ్య కార్మికులతో కలిసి రాఖీ వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా సుష్మ మాట్లాడుతూ ప్రజలందరూ ఆరోగ్యంగా, సురక్షితంగా ఉండటంలో పారిశుధ్య కార్మికుల సేవలు మరువలేనివని పేర్కొన్నారు. ఇళ్లు, ఆసుపత్రులు, రహదారులు, పాఠశాలలు పరిశుభ్రంగా ఉండటానికి కార్మికుల నిరంతర శ్రమే కారణమన్నారు. ఎండ, వానలను లెక్కచేయకుండా ప్రజారోగ్యం కోసం పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు.రాఖీ పౌర్ణమి సందర్భంగా పంచాయతీ పారిశుధ్య కార్మికులైన అన్నలు, తమ్ముళ్లు, అక్కచెల్లెళ్లకు బీజేపీ నాయకులు రాఖీలు కట్టి వారితో కలిసి పండుగను జరుపుకున్నారు. ఈ సందర్భంగా "కార్మికులకు మనం రక్ష.. మనకు కార్మికులు రక్ష.. మనందరం దేశానికి రక్ష" అనే సందేశాన్ని చాటారు.సమాజ సేవలో ముందుండే పారిశుధ్య కార్మికుల పట్ల గౌరవం, ఆత్మీయతను చాటేందుకే ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు సుష్మ తెలిపారు.ఈ కార్యక్రమంలో కడప జిల్లా వాణిజ్య సెల్ అధ్యక్షులు దొంతు సుమన్, వృషభాచలేశ్వర ఆలయ కమిటీ సభ్యుడు సునీల్‌కుమార్, ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, ఐటీ సెల్ కన్వీనర్ ప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చైతన్య హైస్కూల్‌లో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

## -రాఖీలతో వెల్లివిరిసిన సోదర ప్రేమ.. ఆకట్టుకున్న విద్యార్థుల నృత్య ప్రదర్శనలు



వేంపల్లె ఆగస్టు 28 (కదిలించే వార్త):

వేంపల్లె చైతన్య హైస్కూల్‌లో రక్షాబంధన్ వేడుకలు విద్యార్థులు, ఉపాధ్యాయుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్య ప్రేమ, ఆప్యాయత, నమ్మకం, పరస్పర రక్షణకు ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ పండుగ విశిష్టతను విద్యార్థులకు వివరించేలా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రక్షాబంధన్ ప్రాముఖ్యతను తెలియజేస్తూ ప్రదర్శించిన నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చిన్నారుల ఉత్సాహభరితమైన నృత్య ప్రదర్శనలతో పాఠశాల ప్రాంగణం సందడిగా మారింది. అనంతరం విద్యార్థులు పరస్పరం రాఖీలు కట్టుకుని సోదరభావం, ప్రేమ, ఆప్యాయతలను చాటుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ బి. చక్రపాణి రెడ్డి పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. రక్షాబంధన్ కేవలం రాఖీ కట్టుకునే పండుగ మాత్రమే కాదని, ప్రేమ, బాధ్యత, నమ్మకం, గౌరవం, పరస్పర రక్షణకు ప్రతీక అని తెలిపారు. విద్యార్థులు చిన్నప్పటి నుంచే కుటుంబ సభ్యులు, స్నేహితులు, సమాజంలోని ప్రతి ఒక్కరినీ గౌరవించే మంచి విలువలను అలవర్చుకోవాలని సూచించారు. పండుగల వెనుక ఉన్న సాంస్కృతిక, నైతిక విలువలను తెలుసుకోవడం ద్వారా విద్యార్థుల్లో మంచి వ్యక్తిత్వం, మానవతా దృక్పథం పెంపొందుతాయని పేర్కొన్నారు. చదువుతో పాటు సంస్కృతి, సంప్రదాయాలు, మానవీయ విలువలకు కూడా విద్యార్థులు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన ఆకాంక్షించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనగా, ఉపాధ్యాయులు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. రాఖీలతో, నృత్య ప్రదర్శనలతో, విద్యార్థుల చిరునవ్వులతో చైతన్య హైస్కూల్ ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. ఆనందోత్సాహాల మధ్య రక్షాబంధన్ వేడుకలు విజయవంతంగా ముగిశాయి.



# క్యాంపస్ ప్లేస్‌మెంట్‌లో ఆర్‌కే వ్యాలీ విద్యార్థుల ఘన విజయం

## -క్యుస్పైడర్స్‌లో 20 మందికి ఐటీ ఉద్యోగాలు.. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలే లక్ష్యం

## -డైరెక్టర్ ప్రొఫెసర్ జి. విజయ ప్రకాష్



వేంపల్లె ఆగస్టు 28 (కదిలించే వార్త):

రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ (ఆర్‌జీయూకేటీ)--ఆర్‌కే వ్యాలీ క్యాంపస్ విద్యార్థులు క్యాంపస్ ప్లేస్‌మెంట్‌లో సత్తా చాటారు. క్యుస్పైడర్స్ (ఎ యూనిట్ ఆఫ్ టెస్ట్ యంత్ర సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్) సంస్థ నిర్వహించిన క్యాంపస్ ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లో 20 మంది విద్యార్థులు ఐటీ ఉద్యోగాలకు ఎంపికై ఆఫర్ లెటర్లు సాధించారు. ఆగస్టు 26న ఆర్‌కే వ్యాలీ క్యాంపస్‌లో నిర్వహించిన ఈ ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రీ-ప్లేస్‌మెంట్ టాక్, ఆన్‌లైన్ ఆప్టిట్యూడ్ టెస్ట్, గ్రూప్ డిస్కషన్ తదితర దశల్లో అభ్యర్థుల ప్రతిభను సంస్థ ప్రతినిధులు పరిశీలించారు. విద్యార్థులు తమ సాంకేతిక పరిజ్ఞానం, విశ్లేషణాత్మక ఆలోచనా విధానం, కమ్యూనికేషన్ నైపుణ్యాలను ప్రదర్శించి ఉద్యోగ అవకాశాలను సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా క్యాంపస్ డైరెక్టర్ ప్రొఫెసర్ జి. విజయ ప్రకాష్ మాట్లాడుతూ.. ఒకే క్యాంపస్ ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లో 20 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపిక కావడం ఆర్‌కే వ్యాలీ క్యాంపస్‌కు ఎంతో గర్వకారణమని అన్నారు. విద్యార్థులు సాధించిన ఈ విజయం వారి ప్రతిభకు, కృషికి నిదర్శనమని పేర్కొన్నారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విద్యార్థుల్లో సాంకేతిక, వృత్తిపరమైన నైపుణ్యాలను పెంపొందించడమే విశ్వవిద్యాలయం ప్రధాన లక్ష్యమని ప్రొఫెసర్ విజయ ప్రకాష్ తెలిపారు. విద్యార్థులకు కేవలం విద్యాబోధనకే పరిమితం కాకుండా, ప్రస్తుత ఉద్యోగ మార్కెట్‌లో అవసరమైన నైపుణ్యాలను అందించి విస్తృతమైన ఉపాధి అవకాశాలను కల్పించేందుకు క్యాంపస్ ప్రత్యేకంగా కృషి చేస్తోందన్నారు. భవిష్యత్తులోనూ మరిన్ని ప్రముఖ సంస్థలను క్యాంపస్‌కు తీసుకువచ్చి విద్యార్థులకు మెరుగైన ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ పి. రవి కుమార్, డీన్ అకాడెమిక్స్ రమేష్ దొండ్కర్ అభినందించారు. విద్యార్థుల ప్రతిభను ప్రశంసిస్తూ, వారి భవిష్యత్ ఉద్యోగ జీవితంలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్లేస్‌మెంట్ ఇన్‌చార్జ్ ఎన్. సత్యానందరామ్, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ జి.ఎస్. సుందర్, కెరీర్ డెవలప్‌మెంట్ అండ్ ప్లేస్‌మెంట్ సెల్ బృందం సభ్యులు పాల్గొన్నారు. ఒకే ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లో 20 మంది విద్యార్థులు ఐటీ ఉద్యోగాలకు ఎంపిక కావడం ఆర్‌కే వ్యాలీ క్యాంపస్ ప్లేస్‌మెంట్ ప్రస్థానంలో మరో విజయ మైలురాయిగా నిలిచింది.

# డ్రోన్ నిఘాతో అసాంఘిక కార్యకలాపాలకు చెక్

## -వేంపల్లెలో పలు ప్రాంతాల్లో డ్రోన్ బీట్.. జూదం, బహిరంగ మద్యపానంపై ప్రత్యేక నిఘా





వేంపల్లె ఆగస్టు 28 (కదిలించే వార్త):

వేంపల్లె పట్టణంలో జూదం, బహిరంగంగా మద్యం సేవించడం, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసేందుకు డ్రోన్ ద్వారా ప్రత్యేక నిఘా చేపట్టినట్లు వేంపల్లె సీఐ టీ. నరసింహులు తెలిపారు. పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పట్టణంలోని పలు ప్రాంతాల్లో డ్రోన్ బీట్ నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. ఎన్టీఆర్ సర్కిల్, రాజీవ్‌నగర్ కాలనీ, అలవలపాడు రోడ్డు, హనుమాన్ జంక్షన్, కడప రోడ్డు, పార్కు ప్రాంతం, గాజులపేట గ్రామం, గాండీ రోడ్డు పరిసర ప్రాంతాల్లో డ్రోన్ ద్వారా పోలీసులు నిఘా కొనసాగించారు. జనసంచారం తక్కువగా ఉండే ప్రాంతాలు, ఖాళీ ప్రదేశాలు, పార్కులు, రహదారి పరిసరాల్లో జూదం, బహిరంగ మద్యపానం వంటి కార్యకలాపాలకు పాల్పడే వారిని గుర్తించేందుకు ఈ ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టినట్లు సీఐ తెలిపారు. పట్టణంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే కార్యకలాపాలను అరికట్టేందుకు డ్రోన్ నిఘాను నిరంతరం కొనసాగిస్తామని సీఐ నరసింహులు పేర్కొన్నారు. ప్రజలకు ఇబ్బంది కలిగించేలా జూదం, బహిరంగ మద్యపానం లేదా ఇతర చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వేంపల్లె పట్టణంలో ప్రశాంత వాతావరణం, ప్రజల భద్రతే లక్ష్యంగా ప్రత్యేక నిఘా కొనసాగుతుందని సీఐ టీ. నరసింహులు స్పష్టం చేశారు.

# ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలి

## -వెలమవారి పల్లె సచివాలయంను ఆకస్మిక తనిఖీ

## -మున్సిపల్ కమిషనర్ తనూజ




పులివెందుల కదిలించే వార్త ఆగస్టు 28పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో ఉన్నటువంటి సచివాలయాలలో సిబ్బందిప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటికి సత్వర పరిష్కారం చూపాలని,మున్సిపల్ కమిషనర్ తనూజ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా శు క్రవారం,మున్సిపల్ కమిషనర్ తనూజ వెలమవారి పల్లె సచివాలయంను ఆకస్మిక తనిఖీ చేశారు.సిబ్బంది హాజరు పుస్తకాన్ని మరియు సచివాలయ రికార్డులను తనిఖీ చేసి,ప్రజల నుంచి వచ్చేటువంటి అర్జీలను స్వీకరించి సచివాలయ పరిది లోని సమస్యలను గుర్తించి వాటిని సచివాలయ పరిధిలోనే పరిష్కరించాలని, సచివాలయానికి వచ్చే ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచనలు సలహాలు సూచించారు. ఈ కార్యక్రమంలో సచివాల సిబ్బంది మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో భూమిరెడ్డి ఉమాదేవి

పులివెందుల కదిలించే వార్త ఆగస్టు 28

పులివెందుల పట్టణం ఎస్ సి ఎస్ ఆర్ పంక్షన్ హాల్ నందు శుక్రవారం ఎన్.లి. చైతన్య ఆనంద రెడ్డిలి కుమారుడి వివాహ వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి ఈ వివాహ వేడుకలకు ముఖ్య అతిథిగా, ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి సతీమణి భూమి రెడ్డి ఉమాదేవి,హాజరై నూతన వధూవరులైన గౌతమ్ రెడ్డి మరియు శ్రేయల ను నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని వివాహ బంధం అది పవిత్రమైనదని తెలియజేస్తూ ఆశీర్వచనాలు అందించారు. అనంతరం వివాహ వేడుకల్లో భూమి రెడ్డి ఉమాదేవిని పలువురు ఆప్యాయంగా పలకరించగా వివాహ వేడుకల్లో కొంత సమయం వారితో ఆప్యాయంగా గడిపారు. ఈ కార్యక్రమంలో వివాహ బంధుమిత్రులు టిడిపి నాయకులు పాల్గొన్నారు.



# వేంపల్లెలో వైభవంగా వృషభ చలేశ్వరుడి కల్యాణోత్సవం

## - శ్రావణ మాసం మూడో శనివారం సందర్భంగా నేడు ప్రత్యేక పూజలు

వేంపల్లె, ఆగస్టు 28 (కదిలించే వార్త):

వేంపల్లె పట్టణంలోని పాపాగ్ని నదీ తీరాన ఎద్దులకొండపై కొలువై ఉన్న శ్రీ వృషభ చలేశ్వర స్వామివారి దేవస్థానంలో శ్రావణ మాసం మూడో శనివారం సందర్భంగా శనివారం (ఆగస్టు 29) స్వామివారి దివ్య కల్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించనున్నట్లు దేవస్థానం కార్యనిర్వహణ అధికారి కే. సుభాష్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు.. దేవస్థానం ముఖ్య అర్చకులు శ్రీ హరి ప్రవీణ్ ఆధ్వర్యంలో ఉదయం 10 గంటలకు వేద మంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల నడుమ శ్రీ వృషభ చలేశ్వర స్వామివారికి, అమ్మవారికి కల్యాణోత్సవాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించనున్నారు. కల్యాణోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలను చేపట్టనున్నట్లు తెలిపారు. శ్రావణ మాసం సందర్భంగా ఎద్దులకొండకు భక్తుల రాక గణనీయంగా పెరిగిందని కే. సుభాష్ తెలిపారు. శనివారం నిర్వహించనున్న కల్యాణోత్సవానికి పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్నందున, వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా దేవస్థానం ఆధ్వర్యంలో అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు చెప్పారు. కల్యాణోత్సవాన్ని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తిలకించి స్వామివారి ఆశీస్సులు పొందాలని ఆయన కోరారు. కార్యక్రమం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాల పంపిణీ ఉంటుందని తెలిపారు. దేవస్థానం పాలకమండలి చైర్మన్ పి.వి. రమణతో కలిసి కల్యాణోత్సవ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నామని కే. సుభాష్ పేర్కొన్నారు. శ్రావణ మాసం సందర్భంగా ఎద్దులకొండలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొన్న నేపథ్యంలో భక్తులకు సౌకర్యవంతమైన దర్శనం కల్పించడమే లక్ష్యంగా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

# సమాజంలో సోదర భావాన్ని పెంపొందించే పండుగ రాఖీ

## -రక్షాబంధన్ అత్యంత పవిత్రమైన పండుగ

## -రాజ్యసభ మాజీ సభ్యుడు డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి



వేంపల్లె ఆగస్టు 28 (కదిలించే వార్త):రక్షాబంధన్ (రాఖీ) పండుగ అత్యంత పవిత్రమైనదని రాజ్యసభ మాజీ సభ్యుడు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. రాఖీ పండుగ సమాజంలో స్త్రీ, పురుషుల మధ్య పవిత్రమైన సోదర, సోదరీ భావాన్ని పెంపొందిస్తుందని తెలిపారు. శుక్రవారం వేంపల్లిలో ఆయన మాట్లాడుతూ భారతీయ సంస్కృతిలో రక్షాబంధన్‌కు ప్రత్యేక స్థానం ఉందన్నారు. సోదరుడు--సోదరి మధ్య ప్రేమ, ఆప్యాయత, పరస్పర రక్షణకు ప్రతీకగా రాఖీ పండుగ నిలుస్తుందని పేర్కొన్నారు. పంచమ వేదంగా భావించే మహాభారత ఇతిహాసం ప్రకారం ద్రౌపది, శ్రీకృష్ణుల మధ్య ఉన్న అన్నాచెల్లెళ్ల అనుబంధం అత్యంత గొప్పదని తులసిరెడ్డి గుర్తుచేశారు. రక్త సంబంధం లేకపోయినా పరస్పర ఆప్యాయత, రక్షణ, గౌరవం ఆధారంగా ఏర్పడే బంధాలకు భారతీయ సంస్కృతిలో ఎంతో విలువ ఉందన్నారు. భారత రాజ్యాంగ పీఠికలో సైతం దేశ పౌరుల మధ్య సోదర భావాన్ని పెంపొందించాలనే స్ఫూర్తి ఉందని తులసిరెడ్డి గుర్తుచేశారు. కుల, మత, ప్రాంత, భాషా భేదాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ పరస్పరం ప్రేమ, గౌరవం, సోదర భావంతో మెలగాలని ఆయన పిలుపునిచ్చారు. రాఖీ పండుగ కుటుంబాల్లోనే కాకుండా సమాజం మొత్తం మధ్య ఐక్యత, సోదరభావం, మానవతా విలువలను బలోపేతం చేయాలని డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి ఆకాంక్షించారు.

# నారుబోయిన వారి ఇంట ఆత్మీయతకు అద్దం పట్టిన రాఖీ వేడుక!

## -అన్నాచెల్లెళ్ల పవిత్ర బంధానికి ప్రతీక రక్షబంధన్



వేముల కదిలించే వార్తఆగస్టు 28:

వేములలో రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి. గంగా పునర్విత,గంగా పూజిత తమ అన్న నారుబోయిన గంగా మిథున్ యాదవ్ కు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. అన్నకు నుదుట తిలకం దిద్ది,మిఠాయి తినిపించి దీర్ఘాయుష్షు కలగాలని ఆకాంక్షించారు. అన్నాచెల్లెళ్ల పవిత్ర బంధానికి ప్రతీక అయిన ఈ పండుగను కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా జరుపుకున్నారు. తన చెల్లెళ్లను జీవితాంతం కంటికి రెప్పలా కాపాడుకుంటానని మిథున్ యాదవ్ ప్రతిజ్ఞ చేశారు.

# రక్షాబంధన్ సోదర--సోదరీమణుల ఆత్మీయ బంధానికి ప్రతీక

## -విద్యార్థుల్లో కుటుంబ విలువలు, సోదరభావం పెంపొందించాలి

## -నారాయణ విద్యాసంస్థల అధినేత కొట్టె నారాయణరెడ్డి





వేంపల్లె ఆగస్టు 28 (కదిలించే వార్త): వేంపల్లె పట్టణంలోని పాత గండి రోడ్డులో ఉన్న నారాయణ విద్యాసంస్థలు (నారాయణ పాఠశాల, నారాయణ జూనియర్ కళాశాల)లో శుక్రవారం రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు తమ సోదరులకు రాఖీలు కట్టి ప్రేమ, ఆప్యాయతలను చాటుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్ మాట్లాడుతూ.. రక్షాబంధన్ పండుగ సోదర--సోదరీమణుల మధ్య ఉన్న పవిత్రమైన అనుబంధానికి ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు కుటుంబ విలువలు, మానవీయ సంబంధాలు, పరస్పర గౌరవం వంటి మంచి లక్షణాలను అలవర్చుకోవాలని సూచించారు. సోదర--సోదరీమణుల మధ్య ప్రేమ, ఆప్యాయత, పరస్పర సహకారం జీవితాంతం కొనసాగాలని, కుటుంబ బంధాల విలువను ప్రతి ఒక్కరూ గుర్తించాలని పేర్కొన్నారు. పాఠశాలల్లో ఇటువంటి పండుగలను నిర్వహించడం ద్వారా విద్యార్థులకు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కల్పించడంతో పాటు సోదరభావం, ఐక్యత, ఆత్మీయత వంటి విలువలను పెంపొందించవచ్చన్నారు. అనంతరం విద్యార్థినులు తమ సోదరులకు రాఖీలు కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థుల ఆనందోత్సాహాల మధ్య వేడుకలు ఉత్సాహభరితంగా సాగాయి. కార్యక్రమంలో నారాయణ విద్యాసంస్థల చైర్మన్ కొట్టె నారాయణరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ రాణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పార్నపల్లి కిషోర్ దాతృత్వంతో 4 వ వార్డ్ లో వెలుగులు

## -నాలుగో వార్డు ప్రజలకు ఎల్లప్పుడూ సేవకుడినే






పులివెందుల కదిలించే వార్త ఆగస్టు 28 పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని మాజీ కౌన్సిలర్ వానపల్లి కిషోర్ ద్రాతృత్వంతో నాలుగో వార్డులో వెలుగులు వెలిశాయి. 4 వ వార్డ్ నందు గత కొంత కాలంగా వీధి దీపాలు వెలగకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతుండగా అధికారులకు విన్నవించినా స్పందన లేకపోవడంతో స్థానికులు ఈ సమస్యను మాజీ కౌన్సిలర్, వైసీపీ పట్టణ ఉపాధ్యక్షులు పార్నపల్లి కిషోర్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి సమస్య పరిష్కరించి వెలగని వీధి దీపాలన్నీ వెలిగేలా చర్యలు చేపట్టారు, ఇంకా ఎక్కడైనా సమస్య ఉంటే తెలపాలని సమస్య పరిష్కారానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని నాలుగో వార్డ్ ప్రజలకు ఎల్లప్పుడూ సేవకుడిగా సేవలందిస్తానని కిషోర్ పునరుద్ఘాటించారు, ఈ సందర్భంగా స్థానికులు పార్నపల్లి కిషోర్ దాతృత్వానికి హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు.

# నాటుసారా తయారీ, రవాణా, విక్రయాలు చట్టరీత్యా నేరం

## -10 లీటర్ల నాటుసారా స్వాధీనం వ్యక్తి అరెస్ట్

పులివెందుల క్రైమ్ కదిలించే వార్త ఆగస్టు 28

పులివెందుల పరిధిలోని కే.వెలమవారిపల్లి క్రాస్ వద్ద నాటుసారా విక్రయిస్తున్న వ్యక్తిని ఎక్సైజ్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.ఆగస్టు 27 సాయంత్రం పులివెందుల రింగ్ రోడ్డు సమీపంలోని కే.వెలమవారిపల్లి క్రాస్ వద్ద ఎక్సైజ్ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు.ఈ తనిఖీల్లో నగరిగుట్టకు చెందిన సటుపాటి శివకుమార్ (38) వద్ద నుంచి 10 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిపై క్రైమ్ నం. 64/2026 కింద కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపినట్లు అధికారులు తెలిపారు.'నవోదయం' నాటుసారా నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఈ దాడులు నిర్వహించినట్లు అధికారులు వెల్లడించారు. నాటుసారా తయారీ, రవాణా, విక్రయాలు చట్టరీత్యా నేరమని, సమాజానికి హానికరమైన ఇలాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ దాడుల్లో కడప జురాఖీ ఎక్సైజ్ సీఐ జి.విశ్వనాథ్ రెడ్డి, పులివెందుల ఎక్సైజ్ సీఐ ఎల్.చెన్నారెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు. నాటుసారా విక్రయాలు,



తయారీపై సమాచారం ఉంటే పులివెందుల ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ ఎల్.చెన్నారెడ్డి (సెల్: 9866609927) నంబరుకు తెలియజేయాలని అధికారులు కోరారు.

# ఎల్‌నినో ప్రభావంపై ఉద్యాన తోటల పరిశీలన

## -ఉద్యాన శాఖ డైరెక్టర్



వేముల కదిలించే వార్త ఆగస్టు 28

ఎల్‌నినో ప్రభావం కారణంగా వర్షపాతం తగ్గే అవకాశం ఉన్న నేపథ్యంలో పంటలపై దాని ప్రభావాన్ని పరిశీలించేందుకు శుక్రవారం ఉద్యాన శాఖ డైరెక్టర్ లిడా. కె. శ్రీనివాఆగస్టలి వేముల మండలంలోనివేల్పుల గ్రామంలోలిలి పర్యటించి, రైతులు సాగు చేస్తున్న వివిధ ఉద్యాన తోటలను సందర్శించారు. ఈ సందర్భంగా తోటల్లో పంటల పరిస్థితి, నీటి లభ్యత, భూగర్భ జలాల స్థాయి, సాగునీటి వినియోగం తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా డైరెక్టర్ రైతులతో మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావం వల్ల వర్షపాతం సాధారణ స్థాయికంటే తక్కువగా నమోదయ్యే అవకాశం ఉన్నందున నీటి వనరులను పొదుపుగా, సమర్థవంతంగా వినియోగించుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. ముఖ్యంగా ఉద్యాన పంటలకు అవసరమైన నీటిని వృథా చేయకుండా డ్రిప్ ఇరిగేషన్ పద్ధతి ద్వారా నీటిని మొక్కల వేర్లకు అవసరమైన పరిమాణంలో అందించాలని రైతులకు సూచించారు.డ్రిప్ ఇరిగేషన్ ద్వారా నీటి వినియోగ సామర్థ్యం పెరగడంతో పాటు, తక్కువ నీటితో పంటలను సమర్థవంతంగా సాగు చేయవచ్చని తెలిపారు. నీటి కొరత ఏర్పడే పరిస్థితుల్లో డ్రిప్ పద్ధతి రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. రైతులు ఉద్యాన శాఖ ద్వారా అందిస్తున్న లిడ్రిప్ ఇరిగేషన్ సబ్సిడీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలనిలి సూచించారు.అదేవిధంగా, భవిష్యత్‌లో వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనేందుకు వర్షపు నీటిని పొలాల్లో నిల్వ చేసుకునేలా లిఫార్మ్ పాండ్స్ (వ్యవసాయ కుంటలు)లి ఏర్పాటు చేసుకోవాలని డైరెక్టర్ గారు సూచించారు. ఉద్యాన శాఖ మరియు సంబంధిత పథకాల ద్వారా ఫార్మ్ పాండ్స్‌కు కూడా అందుబాటులో ఉన్న సబ్సిడీని రైతులు వినియోగించుకోవాలని తెలిపారు.పంటల్లో కలుపు మొక్కల నియంత్రణతో పాటు నేలలో తేమను ఎక్కువ కాలం నిలుపుకోవడానికి వీడ్ మ్యాట్స్ వినియోగం కూడా ప్రయోజనకరంగా ఉంటుందని వివరించారు. వీడ్ మ్యాట్స్‌కు కూడా ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నీటి పొదుపు, నేలలో తేమ సంరక్షణ, పంటల ఉత్పాదకత పెంపు వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు.రైతులు ఎల్‌నినో ప్రభావం మరియు వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ముందస్తు ప్రణాళికతో ఉద్యాన పంటల సాగు చేపట్టాలని, అందుబాటులో ఉన్న ప్రతి నీటి వనరును సమర్థవంతంగా వినియోగించుకోవాలని డైరెక్టర్ సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న వివిధ సబ్సిడీ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవడం ద్వారా నీటి కొరతను అధిగమించడంతో పాటు ఉద్యాన పంటల సాగును లాభదాయకంగా కొనసాగించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి హరి ప్రసాద్ , పీడీ ఏపీఎంఐపీ బి.వి. రమణ , ఉద్యాన సహాయ సంచాలకులు రవిచంద్ర బాబు, డీపీఎం ప్రవీణ్, వేముల మరియు పులివెందుల ఉద్యాన అధికారులు, ఆర్ఎస్‌కే సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు మరియు రైతులు పాల్గొన్నారు.



# కళ ప్రజల చైతన్యం కోసం ఉపయోగపడాలి

## - ప్రజానాట్యమండలి రాష్ట్ర కమిటీ సభ్యులు సి.పి. రమణ

కడప, ఆగస్టు 28: కదిలించే వార్త

“కళ కళ కోసం కాదు.. కళ ప్రజల కోసం” అనే నినాదంతో ప్రజానాట్యమండలి కళారూపాల ద్వారా ప్రజలను చైతన్యపరుస్తూ, సామాజిక సమస్యలపై నిరంతరం పోరాడుతోందని ప్రజానాట్యమండలి రాష్ట్ర కమిటీ సభ్యులు సి.పి. రమణ అన్నారు.రాబోయే వినాయక చవితి సందర్భంగా ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో నిర్వహించనున్న సాంస్కృతిక కార్యక్రమాలకు సంబంధించిన పోస్టర్‌ను శుక్రవారం కడప నగరంలోని ప్రజానాట్యమండలి జిల్లా కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి అధ్యక్షులు జె. బాల చెన్నయ్య, ప్రధాన కార్యదర్శి సి.పి. రమణ, సహాయ కార్యదర్శి వరలక్ష్మి, ఉపాధ్యక్షులు డాక్టర్ చంద్రప్రసాద్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా సి.పి. రమణ మాట్లాడుతూ, మన విశిష్టమైన జానపద, నాటక, నృత్య కళారూపాలను పరిరక్షించడంతో పాటు వర్ధమాన ప్రజా కళాకారులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. నూతన సాంస్కృతిక రూపకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఆర్థిక వనరులు ఎంతో అవసరమని పేర్కొన్నారు.అంతరించిపోతున్న ప్రాచీన జానపద కళారూపాలకు జీవం పోయడంలో సాంస్కృతిక కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. ప్రజా కళల పరిరక్షణ, ప్రజా చైతన్య ఉద్యమాన్ని మరింత బలోపేతం చేసేందుకు కడప నగర ప్రజలు, దాతలు, మేధావులు దాతృత్వంతో ముందుకు వచ్చి సహకరించాలని కోరారు.వినాయక చవితి సందర్భంగా నిర్వహించనున్న సాంస్కృతిక కార్యక్రమాలను ప్రజలు, కళాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సి.పి. రమణ విజ్ఞప్తి చేశారు.



# నిమ్మతోటలో పేకాట శిబిరంపై మెరుపుదాడి

## -10 మంది అరెస్ట్.. రూ.1.51 లక్షల నగదు, 52 పేకముక్కలు స్వాధీనం

## -విశ్వసనీయ సమాచారం మేరకు దాడి చేసిన పోలీసులు

వేంపల్లె ఆగస్టు 28 (కదిలించే వార్త):

వేంపల్లె పట్టణంలోని అలవలపాడు క్రాస్ సమీపంలోని నిమ్మతోటలో గుట్టుచప్పుడు కాకుండా పేకాట నిర్వహిస్తున్న శిబిరంపై పోలీసులు మెరుపుదాడి చేసి 10 మందిని అరెస్టు చేసినట్లు వేంపల్లి సీఐ టి. నరసింహులు తెలిపారు. వారి నుంచి రూ.1,51,000 నగదు, 52 ఇస్పేటు పేకముక్కలను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన వెల్లడించారు.జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, పులివెందుల డీఎస్పీ సి. మురళి పర్యవేక్షణలో వేంపల్లి పరిధిలో జూద కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా కొనసాగిస్తున్నట్లు సీఐ తెలిపారు. ఈ క్రమంలో విశ్వసనీయ సమాచారం అందడంతో అలవలపాడు క్రాస్ సమీపంలోని నిమ్మతోటలో పేకాట శిబిరం నిర్వహిస్తున్నట్లు గుర్తించి పోలీసు బృందంతో దాడి చేసినట్లు పేర్కొన్నారు.తన ఆధ్వర్యంలో ఎస్ఐ ఇ. తిరుపాల్ నాయక్, పోలీసు సిబ్బందితో కలిసి నిర్వహించిన ఈ దాడిలో పేకాట ఆడుతున్న 10 మందిని అదుపులోకి తీసుకున్నట్లు సీఐ నరసింహులు తెలిపారు. ఘటనా స్థలంలో రూ.1.51 లక్షల నగదు, 52 ఇస్పేటు పేకముక్కలను స్వాధీనం చేసుకున్నామని చెప్పారు.అరెస్టయిన వారు: కేసి పక్కిరెడ్డి గారి ప్రసాద్ (46), గుంపు మల్లికార్జున (46), బతురి రాము గంగాధర (40), అందె చిన్న వెంకటేష్ ఏ పండు (19), అందె పెద్ద కొండయ్య గారి మహేష్ (36), మాదం రవికుమార్ (34), కేసి పక్కిరెడ్డి గారి శంకర్ (42), బండి రమేష్ (47), పేర్ల దస్తగిరి భాషా (26), ఒంటేల్లు గుర్రప్ప (45).అరెస్టయిన వారిపై చట్టప్రకారం కేసు నమోదు చేసి తదుపరి చర్యలు చేపట్టినట్లు సీఐ తెలిపారు. వేంపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో పేకాట, జూదం, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. జూద స్థావరాలపై నిరంతర నిఘా కొనసాగుతుందని సీఐ నరసింహులు స్పష్టం చేశారు.

# ఎస్వీ, వేదిక్ యూనివర్సిటీల్లో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు వీవీఎన్ మాధవ్ మార్నింగ్ వాక్



తిరుపతి కదిలించే వార్త 28 ఆగస్టు

తిరుపతిలోభారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు వీవీఎన్ మాధవ్ శుక్రవారం ఉదయం తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం మరియు వేదిక్ యూనివర్సిటీ ప్రాంగణాల్లో బీజేపీ నాయకులతో కలిసి మార్నింగ్ వాక్ నిర్వహించారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో వాకింగ్ చేస్తూ పార్టీ నాయకులతో పలు అంశాలపై ఆయన చర్చించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వ పాలన, పార్టీ బలోపేతం, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై జిల్లా నాయకులతో అభిప్రాయాలు పంచుకున్నారు. అనంతరం మీడియా ప్రతినిధులతో మాట్లాడిన వీవీఎన్ మాధవ్ మాట్లాడుతూ, సరస్వతి నిలయాలైన ఎస్వీ యూనివర్సిటీ, వేదిక్ యూనివర్సిటీల్లో బీజేపీ సహచరులతో కలిసి వాకింగ్ చేయడం మధురానుభూతిని మిగిల్చిందని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించిన 'ఫిట్ ఇండియా' కార్యక్రమం స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ఆరోగ్య పరిరక్షణకు ప్రతిరోజూ యోగా, వాకింగ్ వంటి వ్యాయామాలను జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్, రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ జల్లి మధుసూదన్, జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్, యువ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతు హరినాయుడు, సీనియర్ నాయకులు గుండాల గోపీనాథ్, వరప్రసాద్, నరేష్, లోక ప్రభాకర్ నాయుడు, తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధాశ్రమంలో మిత్రుడి జన్మదిన వేడుకలు వృద్ధులకు దుస్తుల పంపిణీ.. అన్నదానం



కడప ఆగస్టు 28: కదిలించే వార్త కడప నగరంలోని జిల్లా పరిషత్ దగ్గర ప్రేమాలయ వృద్ధాశ్రమంలో దొరై స్వామి జన్మదిన వేడుకలను కడప టిడిపి ఉపాధ్యక్షులు .ఎంబీసీ చైర్మన్ కత్తి రవీంద్ర, ఆయన మిత్రబృందం ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలునిర్వహించారు., వృద్ధుల సమక్షంలో కేక్ కట్ చేసి, వారికి దుస్తులు పంపిణీ చేయడంతో పాటు అన్నదానం చేశారు.ఈ సందర్భంగా కత్తి రవీంద్ర, కొండా సుబ్బయ్య మాట్లాడుతూ.. దొరై స్వామి ఎన్నో కష్టాలను ఎదుర్కొని ఎదిగిన వ్యక్తి అని తెలిపారు. సమాజంలోని అభాగ్యులు, వృద్ధులకు తనవంతు సహాయం అందించాలనే ఉద్దేశంతో జన్మదిన వేడుకలను సేవా కార్యక్రమంగా నిర్వహించడం అభినందనీయమన్నారు.జన్మదిన వేడుకలను వృద్ధుల మధ్య నిర్వహించి, వారికి చేయూతనివ్వడం ద్వారా మానవత్వాన్ని చాటుకున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కత్తి సాయి కుమార్, రవి, మధు, హరి ప్రసాద్, సాయి, కుమార్, మిత్రబృందం సభ్యులు పాల్గొన్నారు.

# జగన్ ఇప్పటికైనా లోకేష్ సవాల్‌ను స్వీకరిస్తారా!

## -ఆప్కాఫ్ చైర్మన్ యాటగిరి రాంప్రసాద్




కడప, ఆగస్టు 28: కదిలించే వార్త

డీఎస్సీపై అసత్య ఆరోపణలు చేస్తున్న వైఎస్ జగన్‌కు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మరోసారి సవాల్ విసిరారని ఫిషర్మెన్ కో-ఆపరేటివ్ సొసైటీస్ ఫెడరేషన్ చైర్మన్ యాటగిరి రాంప్రసాద్ అన్నారు. సవాల్‌ను స్వీకరించే దమ్ము, ధైర్యం ఉంటే చర్చకు తేదీ, సమయం, స్థలం ప్రకటించాలని డిమాండ్ చేశారు.డీఎస్సీలో అక్రమాలు జరగలేదని అభ్యర్థులు, కోర్టు స్పష్టం చేసినప్పటికీ సీబీఐ విచారణ కోరడం జగన్ మూర్ఖత్వానికి నిదర్శనమన్నారు. యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పించడమే లక్ష్యంగా మంత్రి లోకేష్ మరో మూడు డీఎస్సీలు ప్రకటించడం అభినందనీయమన్నారు. కూటమి ప్రభుత్వం 10 వేలకుపైగా ఉద్యోగాలతో జాబ్ క్యాలెండర్ విడుదల చేయడాన్ని నిరుద్యో గులు స్వాగతిస్తున్నారని రాంప్రసాద్ తెలిపారు.

# కమల్ అమృత్ వాణి-241



ఆత్మపరీక్షణశీలస్య దోషా నిత్యం క్షయం వ్రజేత్ ।
స్వగుణానాం వికాసేన వ్యక్తిత్వం దీప్యతే ధ్రువమ్ ॥

తాత్పర్యం.

ఆత్మపరిశీలన మనిషి ఎదుగుదలకు మొదటి మెట్టు.తన తప్పులనునిజాయితీగా గుర్తించగలిగిన వాడే వాటిని సరిదిద్దుకోగలడు.

ఇతరుల లోపాలను వెతకడం కంటే తనను తాను పరిశీలించుకోవడం శ్రేయస్కరం.ప్రతి రోజు మన ప్రవర్తనను మనమే సమీక్షించుకోవాలి.

లోపాలను తగ్గించుకుంటూ మంచి గుణాలను పెంపొందించుకోవాలి.

ఆత్మపరిశీలన మనలో బాధ్యతను, జాగ్రత్తను పెంచుతుంది.స్వీయాభివృద్ధి ద్వారా వ్యక్తిత్వం మరింత ఉన్నతంగా మారుతుంది.తనను తాను జయించినవాడే నిజమైన విజయాన్ని సాధించినవాడు.

-- కమలేకర్ నాగేశ్వర్ రావు 'కమల్'

# రిజర్వేషన్లను ప్రకటించిన తర్వాతే..

### -అభ్యర్థులను ప్రకటిస్తాం

### -టిడిపి జోనల్ కో-ఆర్డినేటర్ ఆర్.శ్రీనివాసరెడ్డి




కడప ఆగస్టు 28: కదిలించే వార్త


రిజర్వేషన్లను ప్రకటించిన తర్వాతే కడప కార్పొరేషన్ అభ్యర్థులను ప్రకటిస్తామని టిడిపి జోనల్ ఇంఛార్జ్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. కులాల సంఖ్యాబలం ఆధారంగా ప్రభుత్వం రిజర్వేషన్లను నిర్ణయిస్తుందని అన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజల ఓట్లతోనే ఎన్నికలను ఎదుర్కొంటామని స్పష్టం చేశారు. గతంలో వైసీపీ దౌర్జన్యాలకు పాల్పడిందని ఆరోపించిన శ్రీనివాస్ రెడ్డి ప్రస్తుతం వైసీపీకి ప్రజల్లో సానుకూలత లేదన్నారు. ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని తెలిపారు. మూడు నెలలుగా సగటు వర్షపాతం లోటులో ఉందని, కృష్ణా బేసిన్‌లో నీటి లభ్యత తగ్గడంతో శ్రీశైలానికి ఆశించిన స్థాయిలో వరద నీరు రాలేదన్నారు. గండికోటలో 12.7 టీఎంసీలు, చిత్రావతిలో 6.4 టీఎంసీల నీరు అందుబాటులో ఉందని.. తాగునీటి అవసరాల కోసం నీటిని పొదుపుగా వినియోగిస్తున్నామని తెలిపారు. రైతులు వర్షాభావ పరిస్థితులకు అనుగుణంగా పంటలు సాగు చేసుకోవాలని సూచించారు. హంద్రీ-నీవా ప్రాజెక్టును రూ.5 వేల కోట్లతో పూర్తి చేశామని, గండికోట-జీఎన్ఎస్ఎస్ కాలువ పనుల పూర్తికి రూ.1,500 కోట్లతో చర్యలు చేపడుతున్నామని చెప్పారు. రాయలసీమకు నీరు తీసుకురావడంలో ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా పనిచేస్తోందన్నారు. ఆల్మట్టి, నారాయణ పూర్ నుంచి నీటిని విడుదల చేయించేందుకు వైసీపీ కూడా ప్రయత్నించాలని శ్రీనివాస్ రెడ్డి డిమాండ్ చేశారు.

# పేదరిక నిర్మూలనకు P4 వినూత్న మార్గం: ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

### సంక్షేమం నుంచి సాధికారత వైపు పేద కుటుంబాలను తీసుకెళ్లడమే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యం

అనంతపురం, కదిలించే వార్త, ఆగస్టు 28 :

విజన్ యాక్షన్ యూనిట్స్ ౹౪ తదితర అంశాలపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయం నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ... పేదరికాన్ని కేవలం సంక్షేమ పథకాల ద్వారా తగ్గించడం మాత్రమే కాకుండా, పేద కుటుంబాలను ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చేసి స్వయం సమృద్ధి సాధించే స్థాయికి తీసుకెళ్లాలన్నదే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పి4 ఆలోచన అని అన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలతో పాటు సమాజంలోని దాతలు, పారిశ్రామికవేత్తలు, వ్యాపారవేత్తలు, స్వచ్ఛంద సంస్థలు, వివిధ రంగాల నిపుణులను భాగస్వాములను చేసి పేద కుటుంబాలకు విద్య, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి, వ్యాపార అవకాశాలు కల్పించడం ద్వారా వారిని పేదరికం నుంచి బంగారు కుటుంబాలుగా తీర్చిదిద్దడమే పి4 ప్రధాన లక్ష్యం అని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. ప్రతి కుటుంబాన్ని ఒక యూనిట్‌గా తీసుకుని వారి అవసరాలను గుర్తించి, వారికి అవసరమైన సహాయాన్ని అందించడం ద్వారా శాశ్వతమైన మార్పు తీసుకురావచ్చని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఒక ప్రాంతంలో రోడ్లు, డ్రైనేజీలు, కాలువలు నిర్మించడం ఎంత ముఖ్యమో, అదే విధంగా అక్కడి పేద కుటుంబాల జీవితాల్లో మార్పు తీసుకురావడం కూడా అంతే ముఖ్యమని అన్నారు. నాలుగు సంక్షేమ పథకాలు అందించడంతో ప్రభుత్వం బాధ్యత పూర్తయిందనే ఆలోచన కాకుండా, ఆ కుటుంబం తన కాళ్లపై తాను నిలబడేలా చేయడమే నిజమైన అభివృద్ధి అని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు. పి4 కార్యక్రమాన్ని అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో సమర్థవంతంగా అమలు చేసేందుకు క్షేత్రస్థాయిలో పేద కుటుంబాలను గుర్తించి, వారి అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వ పథకాలతో పాటు సామాజిక భాగస్వామ్యాన్ని అనుసంధానం చేస్తామని తెలిపారు. పి4 కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, పారిశ్రామికవేత్తలు, స్వచ్ఛంద సంస్థలు, దాతలు, సమాజంలోని ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పిలుపునిచ్చారు. పేదరిక నిర్మూలనను ఒక ప్రభుత్వ కార్యక్రమంగా కాకుండా సామాజిక ఉద్యమంగా ముందుకు తీసుకెళ్లడమే పి4 లక్ష్యమని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ మహత్తర ఆలోచనను అనంతపురం నియోజకవర్గంలో విజయవంతంగా అమలు చేసేందుకు తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్పష్టం చేశారు.



# పోలీసులకు రాఖీ కట్టిన బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుష్మ

### -మహిళలు ధైర్యంగా సమాజంలో తిరుగుతున్నారంటే పోలీసుల కృషి ఎంతో ఉంది








వేంపల్లె.ఆగస్టు 28 (కదిలించే వార్త):రాఖీ పౌర్ణమి సందర్భంగా

బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుష్మ వేంపల్లి పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా సీఐ నరసింహులు, ఎస్ఐ తిరుపాల్ నాయక్‌తో పాటు పోలీసు సిబ్బందికి రాఖీలు కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సుష్మ మాట్లాడుతూ.. సమాజంలో పోలీస్ వ్యవస్థకు ఎంతో కీలకమైన స్థానం ఉందన్నారు. ప్రజల రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీసులు నిరంతరం విధులు నిర్వహిస్తూ సేవలందిస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా మహిళలు ఎలాంటి భయాందోళనలు లేకుండా ధైర్యంగా సమాజంలో తిరుగుతున్నారంటే పోలీసుల కృషి ఎంతో ఉందని పేర్కొన్నారు.రక్షాబంధన్ సందర్భంగా పోలీసులకు రాఖీలు కట్టడం ద్వారా వారిపై తమకున్న గౌరవం, ఆత్మీయతను చాటుకున్నామని సుష్మ తెలిపారు. ప్రజలకు పోలీసులు రక్షణగా నిలుస్తున్నట్లే, ప్రజలు కూడా పోలీసులకు సహకరిస్తూ వారి విధి నిర్వహణకు అండగా నిలవాలని కోరారు."పోలీసులు మనకు రక్ష.. అలాగే పోలీసులకు మనం రక్ష. మనమందరం దేశానికి రక్షణగా నిలవాలి" అని సుష్మ ఆకాంక్షించారు. పోలీసులు, ప్రజలు పరస్పర సహకారంతో పనిచేసినప్పుడే సమాజంలో శాంతి, భద్రత మరింత బలోపేతం అవుతాయని అన్నారు.రాఖీ పౌర్ణమి సందర్భంగా పోలీసులను సోదరులుగా భావించి రాఖీలు కట్టడం ద్వారా ప్రజలు--పోలీసుల మధ్య ఆత్మీయ బంధాన్ని మరింత బలోపేతం చేయాలనే సందేశాన్ని ఇచ్చామని సుష్మ పేర్కొన్నారు.

# స్వర్ణాంధ్ర విజన్ అమలులో నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్లదే కీలక పాత్ర

### -విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్, పి4, పిపిపిలపై సీఎం చంద్రబాబు సమీక్ష

తిరుపతి కార్పొరేషన్ కదిలించే వార్త 28 ఆగస్టుఅభివృద్ధి కార్యక్రమాల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ నిర్దేశిత లక్ష్యాలను సాధించేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ల ద్వారా ప్రభుత్వ అభివృద్ధి లక్ష్యాలు, కార్యాచరణ ప్రణాళికలు ప్రజలకు చేరేలా క్షేత్రస్థాయిలో సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. ప్రజల భాగస్వామ్యం, ప్రభుత్వ కార్యక్రమాలపై సానుకూల అవగాహన పెంపొందించే దిశగా అధికారులు పనిచేయాలని తెలిపారు. తదుపరి సమీక్షా సమావేశాన్ని నవంబర్‌లో నిర్వహించనున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు.ఈ వర్చువల్ సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే అరణి శ్రీనివాసులు, కమీషనర్, నియోజకవర్గ ప్రత్యేక అధికారి ఎం.జయకృష్ణ, అదనపు కమీషనర్ శారదా దేవి, అడిషనల్ కమీషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, నాలెడ్జి పార్టనర్ ప్రొఫెసర్ ప్రయాగ , నియోజకవర్గ విజన్ సిబ్బంది పాల్గొన్నారు.



# త్వరలోనే రాష్ట్రంలో 3లక్షల పింఛన్లు మంజూరు చేస్తాం..ఎమ్మెల్యే దగ్గుపాటి


### పార్టీలకు అతీతంగా అర్హులకు మాత్రమే పింఛన్లు ఉంటాయన్న ఎమ్మెల్యే

### అర్బన్ టిడిపి కార్యాలయంలో 56వ ప్రజా దర్బార్ కార్యక్రమం

### వంకర టింకర రోడ్లు తప్ప వైసీపీ చేసింది ఏంటి..?

### త్వరలోనే 176 కోట్లతో పనులు ప్రారంభిస్తామన్న ఎమ్మెల్యే దగ్గుపాటి








అనంతపురం, కదిలించే వార్త, ఆగస్టు 28 :

రాష్ట్రంలో త్వరలోనే 3 లక్షల కొత్త పింఛన్లు మంజూరవుతాయని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. అర్బన్ టిడిపి కార్యాలయంలో ఆయన 56వ ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు ఎమ్మెల్యేకి తమ సమస్యలను చెప్పుకున్నారు. వారి నుంచి అర్జీలు స్వీకరిస్తూ ఓపిగ్గా వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇందులో కొన్నింటికి తక్షణమే పరిష్కారం చూపించే విధంగా అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ ఇప్పటివరకు 1230 అర్జీలు వచ్చాయని.. అందులో 28 మాత్రమే పెండింగ్ లో ఉన్నాయని చెప్పారు. రెవెన్యూ తో పాటు వివిధ రకాల కారణాలతో అవి పెండింగ్లో ఉన్నట్లు తెలిపారు. గత ప్రభుత్వంలో జిల్లా కలెక్టరేట్ లో తప్ప ఎక్కడా ప్రజల సమస్యలు చెప్పుకునేందుకు ఒక వేదిక లేదని అన్నారు. వైసిపి ప్రభుత్వం ఏ రోజు ప్రజల గురించి పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ఈ రెండేళ్లలోనే 56 సార్లు ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఎమ్మెల్యే చెప్పారు. ఎక్కువగా ప్రజల నుంచి పింఛన్లు కావాలని విజ్ఞప్తి వస్తోందని.. త్వరలోనే మూడు లక్షల కొత్త పింఛన్లు మంజూరు చేస్తామని ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారన్నారు. గత ప్రభుత్వంలోలా కాకుండా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పింఛన్లు అందిస్తామన్నారు. మరోవైపు రాష్ట్రాన్ని గత ఐదేళ్లలో సర్వనాశనం చేసి పది లక్షల కోట్ల అప్పులు పెట్టి పోయారన్నారు. అమరావతిని పక్కనపెట్టి తుగ్లక్ తరహాలో పాలన సాగించారన్నారు. అయితే ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తర్వాత.. అమరావతి తో పాటు పోలవరం ప్రాజెక్టును కూడా మళ్లీ పట్టాలెక్కించారన్నారు. 2029కి అమరావతిని పూర్తి చేసి దేశంలోనే ఒక నెంబర్ వన్ సిటీగా నిలుపుతారని అన్నారు. గోదావరి పుష్కరాల్లోగా పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితం చేస్తారని అన్నారు. గత ఐదేళ్లలో రాష్ట్రానికి ఒక్క పరిశ్రమ కూడా రాలేదన్నారు. జగన్మోహన్ రెడ్డిని చూసి ఉన్న పరిశ్రమలు కూడా వెళ్లిపోయారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తర్వాత రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయన్నారు. ప్రపంచం మొత్తం గూగుల్ వైపు చూస్తే గూగుల్ విశాఖ వైపు చూసి లక్షన్నర కోట్ల రూపాయల పెట్టుబడులు పెట్టిందన్నారు. రాయలసీమలో కూడా పారిశ్రామికాభివృద్ధి వేగంగా సాగుతోందన్నారు. అనంతపురం జిల్లాలో కూడా లక్ష కోట్ల వరకు పెట్టుబడులు వచ్చాయన్నారు. ఇటు హంద్రీనీవా గతంలో 1800 క్యూసెక్కులు మాత్రమే ఉంటే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చొరవతో 3500 కోట్లు ఖర్చుపెట్టి ఇప్పుడు 4000 క్యూసెక్కుల వరకు నీరు తీసుకునేలా చేశారన్నారు. సూపర్ ఎల్. నినో ఉన్నప్పటికీ కూడా ఇటు తుంగభద్ర అటు శ్రీశైలం నుంచి 26 టీఎంసీలను తీసుకొస్తున్నారని... తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేస్తున్నారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో ఇప్పటివరకు 1296 కోట్లతో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేశామన్నారు. ఇందులో 250 కోట్ల రూపాయలు కేవలం రోడ్లు, డ్రైనేజీలు వంటి మౌలిక వసతులకు ఖర్చులు చేశామన్నారు. వైసీపీ హయాంలో వంకర, టింకర రోడ్లు తప్ప చేసింది ఏంటని ఆయన నిలదీశారు. మరో నెల రెండు నెలల్లో 176 కోట్లతో నగరంలో పనులు ప్రారంభిస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నగర ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ అహ్మద్, కార్పొరేషన్ డైరెక్టర్లు కడియాల కొండన్న, బెస్త పవన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



# యల్లనూరు మండలంలో రెండో రోజు కొనసాగిన జేసీ ప్రభాకర్ రెడ్డి పర్యటన

## కార్యకర్తల కుటుంబాలకు పరామర్శ.. ప్రజలతో మమేకం.. టీడీపీ అండగా ఉంటుందనే భరోసా









తాడిపత్రి, కదిలించే వార్త, ఆగస్టు 28 :

యల్లనూరు మండలంలో టీడీపీ సీనియర్ నాయకులు లిజేసీ ప్రభాకర్ రెడ్డిలి రెండో రోజు విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా లినిర్జంపల్లి, దంతలపల్లి, సింగవరం, కొత్తపల్లి, వెంకటాంపల్లి, కల్లూరులి తదితర గ్రామాల్లో పర్యటిస్తూ పార్టీ నాయకులు, కార్యకర్తల కుటుంబాలను కలుసుకున్నారు.అలాగే ఆయా గ్రామాల్లో ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యకర్తల కుటుంబాలతో మాట్లాడి వారికి ధైర్యం కల్పించారు.జేసీ ప్రభాకర్ రెడ్డి పర్యటనతో యల్లనూరు మండలంలోని టీడీపీ నాయకులు, కార్యకర్తల్లో మరింత ఉత్సాహం నెలకొంది. లితెలుగుదేశం పార్టీ తమకు అండగా ఉందని, కార్యకర్తల కుటుంబాలకు జేసీ ప్రభాకర్ రెడ్డి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారనే ధీమాలి నాయకులు, కార్యకర్తల్లో వ్యక్తమైంది. గ్రామాల్లో ప్రజలతో నేరుగా మమేకమవుతూ, కార్యకర్తల కుటుంబాలను పరామర్శిస్తూ జేసీ ప్రభాకర్ రెడ్డి కొనసాగిస్తున్న పర్యటనకు స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజలు బ్రహ్మరథం పట్టారు.





# అర్బన్ టీడీపీ కార్యాలయంలో రాఖీ పౌర్ణమి సందడి

## ఎమ్మెల్యే దగ్గుపాటికి రాఖీ కట్టిన ఎమ్మెల్సీ రమాదేవి, తెలుగు మహిళలు

## అర్బన్ నియోజకవర్గ మహిళలందరికీ రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపిన దగ్గుపాటి





అనంతపురం, కదిలించే వార్త, ఆగస్టు 28 :

అనంతపురం అర్బన్ టిడిపి కార్యాలయంలో రాఖీ పౌర్ణమి సందడి కనిపించింది. ఎమ్మెల్యే దగ్గుపాటికి పెద్ద ఎత్తున మహిళలు రాఖీలు కట్టి ఆయనపై ఉన్న సోదర భావాన్ని చాటుకున్నారు. రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకుని అనంతపురం అర్బన్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ దళవాయి రమాదేవి, తెలుగుమహిళలు, బ్రహ్మకుమారీలు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గారికి రాఖీలు కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ రక్షాబంధన్ అన్నాచెల్లెళ్ల మధ్య ఉన్న ఆత్మీయ అనుబంధానికి, ప్రేమానురాగాలకు ప్రతీక అని అన్నారు. మహిళల భద్రత, గౌరవం, ఆత్మగౌరవం, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తూ అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందని, మహిళలు ఆర్థికంగా, సామాజికంగా మరింత బలోపేతం కావాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. అదేవిధంగా విద్య, యువత, మహిళా సాధికారతపై ప్రత్యేక దృష్టి




సారిస్తున్న మంత్రి శ్రీ నారా లోకేష్ నాయకత్వంలో రాష్ట్రంలో మహిళలు, యువతకు మెరుగైన అవకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. ప్రతి మహిళ ఆత్మగౌరవంతో, స్వేచ్ఛగా, భద్రతతో జీవించేలా చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. మహిళల ఆశీస్సులు, అభిమానాన్ని ఎల్లప్పుడూ గౌరవిస్తూ, అనంతపురం అర్బన్ నియోజకవర్గంలోని మహిళల సంక్షేమం, భద్రత, అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ హామీ ఇచ్చారు. రక్షాబంధన్ పర్వదిన సందర్భంగా అనంతపురం అర్బన్ నియోజకవర్గంలోని మహిళలందరికీ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.



# సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో కుబేర లక్ష్మీ పూజ









అనంతపురం, కదిలించే వార్త, ఆగస్టు 28 :

సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో గత ఆరువాలుగా గత ఆరువారాలుగా సప్త శనివారం వ్రతం జరుగుతుంది అందులో భాగంగా శ్రావణ పౌర్ణమి రోజు సాయంకాలం లక్ష్మీదేవికి ప్రీతికరంగా కుబేర లక్ష్మి పూజను సోమనాథ్ నగర్ లోని కోదండరామస్వామి దేవాలయంలో ఘనంగా జరిగింది ఈ కార్యక్రమం దేవరకొండ బాలాజీ శర్మ ప్రత్యక్ష పర్యవేక్షణలో కార్యక్రమం జరిగినది అని సాయి ట్రస్ట్ అధ్యక్షుడు డాక్టర్ విజయ సాయికుమార్ తెలిపారు. మహిళలందరూ ఎరుపు రంగు వస్త్రం భక్తిశ్రద్ధలతో పూజను నిర్వహించారు. అనంతరం శుభంకరి వడిబియ్యం కార్యక్రమంలో భాగంగా 24 వ వారం లక్ష్మీ అమ్మవారికి సంప్రదాయబద్ధంగా ఓడి బియ్యం కార్యక్రమం నిర్వహించారు కార్యక్రమంలో పాల్గొన్న భక్తులందరికీ నారాయణ సేవ నిర్వహించారు .టి సి జయచంద్ర రెడ్డి మరియు వారి సతీమణి సరస్వతి అమ్మ ఆర్థిక సాయం అందించారు ఈ కార్యక్రమంలో సాయి ట్రస్ట్ బృందం రాఘవ ,రాధిక, లలిత శ్యామల తదితరులు తదితరులు పాల్గొన్నారు.విన్నపం ఫోటోలు సాయంకాలం 6 నుండి7 గంటల మధ్యలో పంపగలము దయచేసి సహకరించవలసిందిగా కోరుచున్నాను

# ఎస్ వి యు అధ్యాపకులకు సి ఏ ఎస్ పదోన్నతులు కల్పించాలి

అనంతపురం, కదిలించే వార్త, ఆగస్టు 28 :

శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో అఖిల భారతీయ రాష్ట్రీయ సైక్సిక్ మహా సంఘ్ (ఏబి ఆర్ ఎస్ ఎం) ఆధ్వర్యంలో ఎస్వీ యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ తాతా నర్సింగరావు మరియు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఏం భూపతి నాయుడు ల ను కలిసి విశ్వవిద్యాలయంలో అధ్యాపకులు ఎదుర్కొంటున్న సమస్యల పైన వినతి పత్రాన్ని సమర్పించి సమస్యలను పరిష్కరించమని కోరడమైనది. ఈ సందర్భంగా ఏబి ఆర్ ఎస్ ఎం రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ వై వి రామిరెడ్డి మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో దాదాపు రెండున్నర సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న అధ్యాపకుల పదోన్నతులకు సంబంధించిన కెరీర్ అడ్వాన్స్ స్కీమ్ వెంటనే నిర్వహించాలని అదేవిధంగా అర్హత ఉన్న అధ్యాపకులు అందరికీ ప్రొఫెసర్ నుండి సీనియర్ ప్రొఫెసర్ కు పదోన్నతులు పదోన్నతులు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలోని దాదాపు అన్ని విశ్వవిద్యాలయాలలో సీనియర్ అధ్యాపకులకు ప్రొఫెసర్ నుండి సీనియర్ ప్రొఫెసర్ గా పదోన్నతులు కల్పించారని ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ అధికారులకు గుర్తు చేయడం జరిగినది. 2004 విశ్వవిద్యాలయ నోటిఫికేషన్ ద్వారా విశ్వవిద్యాలయంలో చేరినటువంటి అధ్యాపకులకు పాత పెన్షన్ వర్తింపు , విశ్వవిద్యాలయంలో స్వామి వివేకానంద, డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం విగ్రహాల ప్రతిష్ట, రాత్రి వేళల్లో అడవి జంతువుల నుండి రక్షణ, అకడమిక్ కన్సల్టెంట్ లకు అసిస్టెంట్ ప్రొఫెసర్( ఆన్ కాంట్రాక్టుగా )హోదా మార్పు, కాంట్రాక్టు మరియు గెస్ట్ అధ్యాపకులు అందరికీ మినిమం టైం స్కేల్ వర్తింపు, యూనివర్సిటీ హెల్త్ సెంటర్లో ఎక్సరే ,స్కాను మొదలైన వాటిని వినియోగములోనికి తీసుకురావడం మొదలైన విషయాలపై విశ్వవిద్యాలయ ఉపకులపతి మరియు రిజిస్ట్రార్ ల తో చర్చించడం జరిగింది

. అదేవిధంగా 2026 విద్యా సంవత్సరానికి పీజీ మొదటి సంవత్సరం మరియు పరిశోధక విద్యార్థుల ప్రవేశాలు వెంటనే చేపట్టాలని కోరడమైనది ఈ సందర్భంగా ఉపకులపతి ప్రొఫెసర్ తాతా నర్సింగరావు మరియు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ భూపతి నాయుడులు మాట్లాడుతూ వీలైనంత తొందరగా సి ఎ ఎస్ పదోన్నతులు చేపడతామని అదేవిధంగా ఇతర సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎబిఆర్ఎస్ఎం రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ వై వి. రామిరెడ్డి, కోశాధికారి ప్రొఫెసర్ ఎం రాజశేఖర్, ఇంజనీరింగ్ వింగ్ రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ వరదరాజులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రొఫెసర్ జయచంద్రారెడ్డి, డాక్టర్ జి వి రమేష్ బాబు, డాక్టర్ శ్రీనివాసులు రెడ్డి, డాక్టర్ ముని లక్ష్మి, డాక్టర్ గౌరీ శంకర్ డాక్టర్ వివేక్ మొదలగు వారు పాల్గొన్నారు.



# పెళ్లిని వాయిదా వేసింది స్మృతి మంధాన కాదంట.. ఎవరో తెలుసా?

టీం ఇండియా స్టార్ బ్యాటర్ స్మృతి మంధాన వివాహం తన తండ్రి అనారోగ్యం కారణంగా వాయిదా పడిన సంగతి తెలిసిందే. వివాహం రద్దు అయిన తర్వాత, కాబోయే భర్త పలాష్ ముచ్చల్ తల్లి ఒక కీలక విషయాన్ని వెల్లడించింది. స్టార్ క్రికెటర్ స్మృతి మంధాన, సంగీతకారుడు పలాష్ ముచ్చల్ వివాహం వాయిదా పడినప్పటి నుంచి కొత్త విషయాలు వెల్లడవుతున్నాయి. సోషల్ మీడియాలో కూడా అనేక ఊహాగానాలు వినిపిస్తున్నాయి. మొదట్లో, స్మృతి మంధాన తండ్రి ఆరోగ్యం పెళ్లి రోజున క్షీణించిందని, ఆయనకు గుండెపోటు వచ్చిందని, ఆ తర్వాత ఆయన ఆసుపత్రిలో చేరారని వార్తలు వచ్చాయి. ఆ తర్వాత, తన తండ్రి ఆరోగ్యం కారణంగా స్మృతి మంధాన వివాహాన్ని వాయిదా వేయాలని నిర్ణయించుకున్నట్లు వెల్లడైంది. ఇప్పుడు, ఈ కథలో కొత్త మలుపు వచ్చింది. సంగీతకారుడు పలాష్ ముచ్చల్ తల్లి వివాహాన్ని వాయిదా వేసింది స్మృతి కాదని, తన కొడుకు అని వెల్లడించి షాకిచ్చింది. దీని వెనుక ఉన్న ప్రధాన కారణాన్ని ఆమె వివరించింది. పలాష్ తల్లి కూడా పలాష్ స్మృతి కంటే క్రికెటర్ తండ్రికి దగ్గరగా ఉండేవాడని పేర్కొంది.పెళ్లి వాయిదా వేసింది పలాష్, స్మృతి కాదు..ఒక ఇంటర్వ్యూలో, పలాష్ తల్లి అమిత ముచ్చల్, తన కొడుకు, స్మృతి తండ్రి చాలా సన్నిహితంగా ఉండేవారని వివరించింది. అందువల్ల, స్మృతి తండ్రిని అంబులెన్స్‌లో ఆసుపత్రికి తీసుకెళ్లిన వెంటనే, పలాష్ వివాహ ఆచారాలు, ఇతర ఆచారాలను ఆపాలని నిర్ణయించుకున్నాడని తెలిపింది.ఇవి కూడా చదవండిపలాష్ తల్లి మాట్లాడుతూ, “పలాష్ మామ (స్మృతి తండ్రి) తో చాలా అనుబంధం కలిగి ఉన్నాడు. స్మృతి కంటే చాలా క్లోజ్ గా ఉండేవాడు. అతని ఆరోగ్యం క్షీణించినప్పుడు, మామ కోలుకునే వరకు పెళ్లిని వాయిదా వేయాలని పలాష్ స్మృతి కంటే ముందే నిర్ణయించుకున్నాడు” అంటూ తెలిపింది.పలాష్ సోదరి ఏమి చెప్పిందంటే? స్మృతి మంధానతో తన సోదరుడి వివాహం వాయిదా పడిన తర్వాత, ప్రముఖ గాయని పాలక్ ముచ్చల్ తన మౌనాన్ని వీడి ఇన్‌స్టాగ్రామ్‌లో పూర్తి నిజాన్ని పంచుకుంది. స్మృతి తండ్రి అనారోగ్యం కారణంగా, స్మృతి, పలాష్ వివాహం వాయిదా పడినట్లు చెప్పుకొచ్చింది. ఈ సున్నితమైన సమయంలో ప్రతి ఒక్కరూ కుటుంబాల గోప్యతను




గౌరవించాలని మేము అభ్యర్థిస్తున్నాం అంటూ రాసుకొచ్చింది.¯ ఎళ్లిని వాయిదా వేసింది స్మృతి మంధాన కాదంట.. ఎవరో తెలుసా? స్టార్ క్రికెటర్ స్మృతి మంధాన, సంగీతకారుడు పలాష్ ముచ్చల్ వివాహం వాయిదా పడినప్పటి నుంచి కొత్త విషయాలు వెల్లడవుతున్నాయి. సోషల్ మీడియాలో కూడా అనేక ఊహాగానాలు వినిపిస్తున్నాయి. మొదట్లో, స్మృతి మంధాన తండ్రి ఆరోగ్యం పెళ్లి రోజున క్షీణించిందని, ఆయనకు గుండెపోటు వచ్చిందని, ఆ తర్వాత ఆయన ఆసుపత్రిలో చేరారని వార్తలు వచ్చాయి. ఆ తర్వాత, తన తండ్రి ఆరోగ్యం కారణంగా స్మృతి మంధాన వివాహాన్ని వాయిదా వేయాలని నిర్ణయించుకున్నట్లు వెల్లడైంది.ఇప్పుడు, ఈ కథలో కొత్త మలుపు వచ్చింది. సంగీతకారుడు పలాష్ ముచ్చల్ తల్లి వివాహాన్ని వాయిదా వేసింది స్మృతి కాదని, తన కొడుకు అని వెల్లడించి షాకిచ్చింది. దీని వెనుక ఉన్న ప్రధాన కారణాన్ని ఆమె వివరించింది. పలాష్ తల్లి కూడా పలాష్ స్మృతి కంటే క్రికెటర్ తండ్రికి దగ్గరగా ఉండేవాడని పేర్కొంది.పెళ్లి వాయిదా వేసింది పలాష్, స్మృతి కాదు..ఒక ఇంటర్వ్యూలో, పలాష్ తల్లి అమిత ముచ్చల్, తన కొడుకు, స్మృతి తండ్రి చాలా సన్నిహితంగా ఉండేవారని వివరించింది. అందువల్ల, స్మృతి తండ్రిని అంబులెన్స్‌లో ఆసుపత్రికి తీసుకెళ్లిన వెంటనే, పలాష్ వివాహ ఆచారాలు, ఇతర ఆచారాలను ఆపాలని నిర్ణయించుకున్నాడని తెలిపింది.ఏకంగా 89 మంది ప్లేయర్లకు ఇచ్చిపడేసిన వైభవ్ సూర్యవంశీ.. అదేంటంటే.?పలాష్ తల్లి మాట్లాడుతూ, “పలాష్ మామ (స్మృతి తండ్రి) తో చాలా అనుబంధం కలిగి ఉన్నాడు. స్మృతి కంటే చాలా క్లోజ్ గా ఉండేవాడు. అతని ఆరోగ్యం క్షీణించినప్పుడు, మామ కోలుకునే వరకు పెళ్లిని వాయిదా వేయాలని పలాష్ స్మృతి కంటే ముందే నిర్ణయించుకున్నాడు” అంటూ తెలిపింది.పలాష్ సోదరి ఏమి చెప్పిందంటే?స్మృతి మంధానతో తన సోదరుడి వివాహం వాయిదా పడిన తర్వాత, ప్రముఖ గాయని పాలక్ ముచ్చల్ తన మౌనాన్ని వీడి ఇన్‌స్టాగ్రామ్‌లో పూర్తి నిజాన్ని పంచుకుంది. స్మృతి తండ్రి అనారోగ్యం కారణంగా, స్మృతి, పలాష్ వివాహం వాయిదా పడినట్లు చెప్పుకొచ్చింది. ఈ సున్నితమైన సమయంలో ప్రతి ఒక్కరూ కుటుంబాల గోప్యతను గౌరవించాలని మేము అభ్యర్థిస్తున్నాం అంటూ రాసుకొచ్చింది.

## స్మృతి కాబోయేవాడితో ఉన్న ఈ అమ్మాయ్ ఎవరు.! పలాష్ ఇంత పెద్ద చీటరా.? వైరల్ ఫోటోలు




భారత స్టార్ మహిళా క్రికెటర్ స్మృతి మంధాన, మ్యూజిక్ డైరెక్టర్ పలాశ్ ముచ్చల్ వివాహం వాయిదా పడింది. పెళ్లి వేడుకల్లో పాల్గొంటుండగా మంధాన తండ్రి గుండెపోటు లక్షణాలతో ఇబ్బందిపడ్డారు. దీంతో ఆయన్ను వెంటనే సాంగ్లీలోని ఓ ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. అయితే ఇప్పుడు కొత్త ట్విస్ట్ బయటపడింది. భారత స్టార్ మహిళా క్రికెటర్ స్మృతి మంధాన, మ్యూజిక్ డైరెక్టర్ పలాశ్ ముచ్చల్ వివాహం వాయిదా పడింది. పెళ్లి వేడుకల్లో పాల్గొంటుండగా మంధాన తండ్రి గుండెపోటు లక్షణాలతో ఇబ్బందిపడ్డారు. దీంతో ఆయన్ను వెంటనే సాంగ్లీలోని ఓ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఇలాంటి పరిస్థితిలో పెళ్లిని వాయిదా వేసుకున్నారు స్మృతి మంధాన. పెళ్లి కొడుకు తరపున వారు చెప్పినా ఆమె తండ్రి ఆరోగ్యమే ముఖ్యమని చెప్పడంతో.. పెళ్లి ఆగిపోయింది. అయితే అదేరోజు రాత్రి పలాశ్ ముచ్చల్ కూడా అనారోగ్యానికి గురవడంతో వెంటనే ఆస్పత్రికి తరలించారు. వైరల్ ఇన్ఫెక్షన్, అసిడిటీ వల్ల అతడు ఇబ్బంది పడ్డాడని వైద్యులు వెల్లడించారు. చికిత్స అనంతరం పలాశ్ ఆస్పత్రి నుంచి డిశ్చార్జి అయ్యారు. అయితే ఈ విషయానికి సంబంధించి పలాశ్ సోదరి పలాక్ ముచ్చల్ ఇన్‌స్టా వేదికగా స్టోరీ షేర్ చేశారు. ‘స్మృతి మంధాన నాన్నగారికి అనారోగ్యం కారణంగా, మంధాన, పలాశ్ వివాహం ప్రస్తుతానికి ఆగిపోయింది. ఈ సమయంలో అందరూ ఇరు కుటుంబాల ప్రైవసీని గౌరవించాలని కోరుతున్నానంటూ పోస్ట్ చేశారు.

## ఐపీఎల్ తన్ని తరిమేసింది.. కట్ చేస్తే.. 9 ఫోర్లు, 5 సిక్సర్లతో బౌలర్ల నడ్డి విరిచాడు.. ఎవరీ ప్లేయర్.?




ఐపీఎల్ తన్ని తరిమేసింది.. కానీ విదేశీ టోర్నీలలో మాత్రం తన సత్తా చాటాడు. ఇది అటుంచితే కెప్టెన్ గా మాత్రం విఫలమయ్యాడు. ఆడిన 4 మ్యాచ్ లలోనూ ఓటమిపాలై.. పేలవ ప్రదర్శన కనబరిచింది. మరి ఆ స్టోరీ ఏంటో ఇప్పుడు తెలుసుకుందామా. ఓ సారి లుక్కేయండి.ఐపీఎల్ తన్ని తరిమేసింది.. కట్ చేస్తే.. 9 ఫోర్లు, 5 సిక్సర్లతో బౌలర్ల నడ్డి విరిచాడు.. ఎవరీ ప్లేయర్.?ప్రపంచంలోనే రిచ్చెస్ట్ క్రికెట్ లీగ్ అంటేనే ఠక్కున మైండ్‌లోకి వచ్చేది ఇండియన్ ప్రీమియర్ లీగ్(ఐపీఎల్). ఈ లీగ్‌లో ఆడాలని ప్రతీ విదేశీ ప్లేయర్ ఉవ్విళ్ళూరుతుంటారు. అయితే ఇంగ్లాండ్ ప్లేయర్స్ మాత్రం కొంచెం డిఫెరెంట్. తమ దేశానికే ప్రాతినిధ్యం ఇస్తామని.. అదే మా ఫస్ట్ ప్రయారిటీ అంటూ వేలంలో అమ్ముడుపోయినా లీగ్ నుంచి అడ్డంగా వైదోలుగుతుంటారు. ఆ కోవకు చెందిన ప్లేయర్ ఇంగ్లాండ్ మాజీ ఓపెనర్ జాసన్ రాయ్. ప్రస్తుతం ఐపీఎల్‌లో జాసన్ రాయ్‌పై రెండేళ్ల బ్యాన్ ఉంది. అయితే మనోడు విదేశీ లీగ్స్‌లో మాత్రం తన సత్తా చాటుతున్నాడు. ప్రస్తుతం అబుదాబీ వేదికగా టీ10 లీగ్ జరుగుతోంది. ఇందులో జాసన్ రాయ్ రాయల్ చాంప్స్ తరపున బరిలోకి దిగాడు. అంతేకాదు ఆ జట్టుకు సారధ్య బాధ్యతలు కూడా చేపట్టాడు. పలు మ్యాచ్‌లలో కెప్టెన్ ఇన్నింగ్స్‌లు ఆడాడు గానీ.. తన జట్టుకు విజయాలు అందించడంలో విఫలమయ్యాడు. మొత్తంగా ఇప్పటివరకు ఆడిన 4 మ్యాచ్‌లలో 9 ఫోర్లు, 5 సిక్సర్లతో 96 పరుగులు చేశాడు. ఈ సమయంలో అతడి స్ట్రైక్ రేటు 162.71గా ఉంది. ఈ విధ్వంసకర ఓపెనర్ బ్యాట్‌తో తన ప్రతాపం చూపించినా.. కెప్టెన్‌గా విఫలమయ్యాడు. రాయల్ చాంప్స్ ఆడిన 4 మ్యాచ్‌లలో అన్నింటా ఓడిపోయి.. పాయింట్ల పట్టికలో అట్టడుగు స్థానంలో నిలిచింది. కాగా, జాసన్ రాయ్ గతంలో ఢిల్లీ క్యాపిటల్స్‌కు ప్రాతినిధ్యం వహించిన సంగతి తెలిసిందే.

## మా దగ్గర కోచ్ ఉద్యోగం ఖాళీ లేదు.. గౌతమ్ గంభీర్ కోచింగ్ పై ఐస్‌లాండ్ క్రికెట్ దారుణమైన సెటైర్



భారత జట్టు ప్రధాన కోచ్‌గా గౌతమ్ గంభీర్ టెస్ట్ క్రికెట్ ప్రదర్శన బాగా లేకపోవడంతో ప్రపంచవ్యాప్తంగా విమర్శలు వస్తున్నాయి. ఈ విమర్శల పరంపరలో ఐస్‌లాండ్ క్రికెట్ కూడా పాలుపంచుకుంది. తమ %శ% ఖాతాలో.. అభిమానుల సందేహాలు నివృత్తి చేస్తున్నాం. మా దేశానికి కోచ్‌గా ఉండటానికి గంభీర్‌ను పిలవడం లేదు. భారత జట్టు ప్రధాన కోచ్‌గా గౌతమ్ గంభీర్ టెస్ట్ క్రికెట్ ప్రదర్శన బాగా లేకపోవడంతో ప్రపంచవ్యాప్తంగా విమర్శలు వస్తున్నాయి. ఈ విమర్శల పరంపరలో ఐస్‌లాండ్ క్రికెట్ కూడా పాలుపంచుకుంది. తమ %శ% ఖాతాలో.. అభిమానుల సందేహాలు నివృత్తి చేస్తున్నాం. మా దేశానికి కోచ్‌గా ఉండటానికి గంభీర్‌ను పిలవడం లేదు. మా కోచ్ చాలా మంచివారు. మా జట్టు 2025లో 75% మ్యాచ్‌లు గెలిచింది అని వ్యంగ్యంగా పోస్ట్ చేసింది. గంభీర్ టెస్ట్ సమస్యలు ఇప్పుడు దేశంలోనే కాక, ప్రపంచవ్యాప్తంగా జోక్‌గా మారాయని ఈ పోస్ట్ స్పష్టం చేసింది.2024 మధ్యలో భారత జట్టు కోచ్‌గా గంభీర్ బాధ్యతలు తీసుకున్నప్పటి నుంచి అతని టెస్ట్ రికార్డు ప్రశ్నార్థకంగా మారింది. అతని కోచింగ్‌లో భారత్ 12 ఏళ్లలో మొదటిసారిగా స్వదేశంలో న్యూజిలాండ్‌పై 0–3 వైట్‌వాష్‌తో ఓడిపోయింది. ఆ తర్వాత ఆస్ట్రేలియాలో బోర్డర్–గవాస్కర్ ట్రోఫీని 1–3 తేడాతో కోల్పోయింది. గణాంకాలు చూస్తే గంభీర్ ఆధ్వర్యంలో ఆడిన 18 టెస్ట్ మ్యాచ్‌లలో భారత్ కేవలం 7 విజయాలు, 9 ఓటములు నమోదు చేసింది. ప్రస్తుతం సౌతాఫ్రికా సిరీస్‌లో కూడా దాదాపు ఓటమి అంచున ఉంది. ఈ వరుస ఓటములకు కారణం సరైన ఆటగాళ్ల ఎంపిక లేకపోవడం, గందరగోళమైన వ్యూహాలు, బ్యాట్స్‌మెన్ల దూకుడు ఆట అని విమర్శకులు ఆరోపిస్తున్నారు. స్వదేశంలో, విదేశాల్లో జట్టు పదేపదే తక్కువ స్కోర్‌లకే ఆలౌట్ అవ్వడం, అలాగే స్థిరమైన ఫలితాలు రాకపోవడం గంభీర్ కోచింగ్ సామర్థ్యంపై సందేహాలను పెంచుతున్నాయి. టెస్ట్ క్రికెట్‌లో గంభీర్ రికార్డు అంత బాగోలేకపోయినా, వన్డే, టీ20 ఫార్మాట్‌లో మాత్రం అతని కోచింగ్ అద్భుతంగా పనిచేసింది. అతని ఆధ్వర్యంలో భారత్ కేవలం తొమ్మిది నెలల వ్యవధిలో ఛాంపియన్స్ ట్రోఫీ, ఆసియా కప్ టైటిళ్లను గెలుచుకుంది. ఈ టైటిల్ విజయాలు, టెస్ట్ వైఫల్యాలపై వచ్చిన విమర్శలను కొంతవరకు

# ధోని అడ్డాలో రోహిత్, కోహ్లీ విధ్వంసం మామూలుగా లేదుగా.. అసలు మ్యాటర్ తెలిస్తే షాకే



భారత్ వర్సెస్ దక్షిణాఫ్రికా మధ్య మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ నవంబర్ 30న ప్రారంభం కానుంది. ఈ సిరీస్‌లో తొలి మ్యాచ్ రాంచీలోని అంతర్జాతీయ స్టేడియంలో జరుగుతుంది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ చాలా కాలం తర్వాత భారతదేశంలో వన్డే మ్యాచ్ ఆడనున్నారు. ధోని అడ్డాలో రోహిత్, కోహ్లీ విధ్వంసం మామూలుగా లేదుగా.. అసలు మ్యాటర్ తెలిస్తే షాకే మహేంద్ర సింగ్ ధోని స్వస్థలం రాంచీలో మరోసారి క్రికెట్ ఉత్సాహం కనిపించనుంది. దాదాపు మూడు సంవత్సరాల తర్వాత, నవంబర్ 30 న %జీూజూా% అంతర్జాతీయ స్టేడియంలో భారత్ %–% దక్షిణాఫ్రికా వన్డే మ్యాచ్ జరగనుంది. ఉత్సాహం ఎంతగా ఉందంటే, చలికాలపు రాత్రి కూడా, వేలాది మంది క్రికెట్ అభిమానులు అర్ధరాత్రి నుంచే స్టేడియం వెలుపల వరుసలో క్యూ కట్టారు. జాకెట్లు , మఫ్లర్లు, టోపీలు, దుప్పట్లు ధరించి ఉదయం 9 గంటలకు కౌంటర్లు తెరిచిన వెంటనే తమ అభిమాన భారత స్టార్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఆటను ప్రత్యక్ష ప్రసారంలో చూసే అవకాశం లభిస్తుందని ఆశించి టిక్కెట్లు కొనుగోలు చేశారు.రాత్రి 12 గంటల నుంచే టిక్కెట్ల కోసం క్యూ.. స్టేడియంలో జరిగే ఈ అంతర్జాతీయ మ్యాచ్ కోసం, %జీూజూా% స్టేడియం వెలుపల ఉన్న 6 టికెట్ కౌంటర్ల నుంచి ఈరోజు, అంటే నవంబర్ 25న ఉదయం 9:00 గంటల నుంచి మధ్యాహ్నం 3:00 గంటల వరకు ఆఫ్‌లైన్ టిక్కెట్లను విక్రయించారు. అయితే, క్రికెట్ పట్ల ఉన్న క్రేజ్ ఎంతగా ఉందంటే, అభిమానులు అర్ధరాత్రి 12:00 గంటల నుంచే స్టేడియం వెలుపల ఉన్న టికెట్ కౌంటర్ లైన్‌ను ముందు క్యూ నిలిచారు. ఈ మ్యాచ్ టిక్కెట్ ధరలు రూ .1200 నుంచి రూ .12,000 వరకు ఉన్నాయి. వివిధ విభాగాల దిగువ, ఎగువ శ్రేణికి వేర్వేరు ధరలు నిర్ణయించారు. ఇంకా, ఆతిథ్యాన్ని బట్టి టికెట్ ధరలు మారుతూ ఉంటాయి. ఆఫ్‌లైన్ టికెటింగ్ కోసం ఆరు కౌంటర్లు ఏర్పాటు చేశారు. రెండు కౌంటర్లలో, ఆన్‌లైన్‌లో టిక్కెట్లు కొనుగోలు చేసిన వారికి రసీదులు చూపించిన తర్వాత ఆఫ్‌లైన్ టిక్కెట్లు జారీ చేయనున్నారు. ఒక కౌంటర్ మహిళలకు రిజర్వు చేశారు. ప్రతి వ్యక్తికి గరిష్టంగా రెండు టిక్కెట్లు అందుబాటులో ఉన్నాయి. ఆధార్ కార్డును తప్పనిసరిగా సమర్పించాలి. ఇంకా, టిక్‌టాక్ బ్లాక్ మార్కెటింగ్‌ను నిరోధించడానికి, అభిమానులు టికెట్ కౌంటర్లలో టిక్కెట్లను క్రమబద్ధంగా అందుకునేలా చూసు కోవడానికి పెద్ద సంఖ్యలో భద్రతా దళాలను మోహరించారు. ఇవి కూడా చదవండిఏకంగా 89 మంది ప్లేయర్లకు ఇచ్చిపడేసిన వైభవ్ సూర్యవంశీ.. అదేంటంటే.? మొదటి బ్యాచ్‌లో ఐదుగురు ఆటగాళ్ళు రాంచీకి.. ఈరోజు ఐదుగురు భారత ఆటగాళ్ళు రాంచీకి చేరుకుంటారు. ఇందులో రుతురాజ్ గైక్వాడ్, హర్షిత్ రాణా, తిలక్ వర్మ, ప్రసిద్ధ్ కృష్ణ, అర్ష్‌దీప్ సింగ్ ఉన్నారు. భారత జట్టులోని మిగిలిన సభ్యులు, దక్షిణాఫ్రికా జట్టు నవంబర్ 27న గౌహతి నుంచి రాంచీకి చేరుకుంటారు. ఆటగాళ్ళు రాంచీలోని బిర్సా ముండా విమానాశ్రయం నుంచి బయలుదేరి నేరుగా రాడిసన్ బ్లూ హోటల్‌కు వెళతారు. అక్కడ వారు నవంబర్ 28, 29 తేదీలలో %జీూజూా% అంతర్జాతీయ స్టేడియంలో బస చేసి ప్రాక్టీస్ చేస్తారు.భారత్ వర్సెస్ దక్షిణాఫ్రికా మధ్య మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ నవంబర్ 30న ప్రారంభం కానుంది. ఈ సిరీస్‌లో తొలి మ్యాచ్ రాంచీలోని అంతర్జాతీయ స్టేడియంలో జరుగుతుంది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ చాలా కాలం తర్వాత భారతదేశంలో వన్డే మ్యాచ్ ఆడనున్నారు. ధోని అడ్డాలో రోహిత్, కోహ్లీ విధ్వంసం మామూలుగా లేదుగా.. అసలు మ్యాటర్ తెలిస్తే షాకే మహేంద్ర సింగ్ ధోని స్వస్థలం రాంచీలో మరోసారి క్రికెట్ ఉత్సాహం కనిపించనుంది.

దాదాపు మూడు సంవత్సరాల తర్వాత, నవంబర్ 30 న %జీూజూా% అంతర్జాతీయ స్టేడియంలో భారత్ %–% దక్షిణాఫ్రికా వన్డే మ్యాచ్ జరగనుంది. ఉత్సాహం ఎంతగా ఉందంటే, చలికాలపు రాత్రి కూడా, వేలాది మంది క్రికెట్ అభిమానులు అర్ధరాత్రి నుంచే స్టేడియం వెలుపల వరుసలో క్యూ కట్టారు. జాకెట్లు , మఫ్లర్లు, టోపీలు, దుప్పట్లు ధరించి ఉదయం 9 గంటలకు కౌంటర్లు తెరిచిన వెంటనే తమ అభిమాన భారత స్టార్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఆటను ప్రత్యక్ష ప్రసారంలో చూసే అవకాశం లభిస్తుందని ఆశించి టిక్కెట్లు కొనుగోలు చేశారు.రాత్రి 12 గంటల నుంచే టిక్కెట్ల కోసం క్యూ.. స్టేడియంలో జరిగే ఈ అంతర్జాతీయ మ్యాచ్ కోసం, స్టేడియం వెలుపల ఉన్న 6 టికెట్ కౌంటర్ల నుంచి ఈరోజు, అంటే నవంబర్ 25న ఉదయం 9:00 గంటల నుంచి మధ్యాహ్నం 3:00 గంటల వరకు ఆఫ్‌లైన్ టిక్కెట్లను విక్రయించారు. అయితే, క్రికెట్ పట్ల ఉన్న క్రేజ్ ఎంతగా ఉందంటే, అభిమానులు అర్ధరాత్రి 12:00 గంటల నుంచే స్టేడియం వెలుపల ఉన్న టికెట్ కౌంటర్ లైన్‌ను ముందు క్యూ నిలిచారు. ఈ మ్యాచ్ టిక్కెట్ ధరలు రూ .1200 నుంచి రూ .12,000 వరకు ఉన్నాయి. వివిధ విభాగాల దిగువ, ఎగువ శ్రేణికి వేర్వేరు ధరలు నిర్ణయించారు. ఇంకా, ఆతిథ్యాన్ని బట్టి టికెట్ ధరలు మారుతూ ఉంటాయి. ఆఫ్‌లైన్ టికెటింగ్ కోసం ఆరు కౌంటర్లు ఏర్పాటు చేశారు. రెండు కౌంటర్లలో, ఆన్‌లైన్‌లో టిక్కెట్లు కొనుగోలు చేసిన వారికి రసీదులు చూపించిన తర్వాత ఆఫ్‌లైన్ టిక్కెట్లు జారీ చేయనున్నారు. ఒక కౌంటర్ మహిళలకు రిజర్వు చేశారు. ప్రతి వ్యక్తికి గరిష్టంగా రెండు టిక్కెట్లు అందుబాటులో ఉన్నాయి. ఆధార్ కార్డును తప్పనిసరిగా సమర్పించాలి. ఇంకా, టిక్‌టాక్ బ్లాక్ మార్కెటింగ్‌ను నిరోధించడానికి, అభిమానులు టికెట్ కౌంటర్లలో టిక్కెట్లను క్రమబద్ధంగా అందుకునేలా చూసుకోవడానికి పెద్ద సంఖ్యలో భద్రతా దళాలను మోహరిం చారు. ఇవి కూడా చదవండిఏకంగా 89 మంది ప్లేయర్లకు ఇచ్చిపడేసిన వైభవ్ సూర్యవంశీ.. అదేంటంటే.? మొదటి బ్యాచ్‌లో ఐదుగురు ఆటగాళ్ళు రాంచీకి.. ఈరోజు ఐదుగురు భారత ఆటగాళ్ళు రాంచీకి చేరుకుంటారు. ఇందులో రుతురాజ్ గైక్వాడ్, హర్షిత్ రాణా, తిలక్ వర్మ, ప్రసిద్ధ్ కృష్ణ, అర్ష్‌దీప్ సింగ్ ఉన్నారు. భారత జట్టులోని మిగిలిన సభ్యులు, దక్షిణాఫ్రికా జట్టు నవంబర్ 27న గౌహతి నుంచి రాంచీకి చేరుకుంటారు. ఆటగాళ్ళు రాంచీలోని బిర్సా ముండా విమానాశ్రయం నుంచి బయలుదేరి నేరుగా రాడిసన్ బ్లూ హోటల్‌కు వెళతారు. అక్కడ వారు నవంబర్ 28, 29 తేదీలలో %జీూజూా% అంతర్జాతీయ స్టేడియంలో బస చేసి ప్రాక్టీస్ చేస్తారు.

# టీమిండియా బ్యాటింగ్ సంక్షోభం..టెస్ట్ జట్టుకు సంజీవనిలా మారబోతున్న నలుగురు యంగ్ ప్లేయర్స్

భారత టెస్ట్ క్రికెట్ జట్టు బ్యాటింగ్ ప్రదర్శన ప్రస్తుతం తీవ్ర విమర్శల పాలవుతోంది. సొంత గడ్డపై న్యూజిలాండ్‌తో 3–0 తేడాతో ఓడిపోవడం, సౌతాఫ్రికా పై కేవలం 124 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని కూడా ఛేదించలేక ఇబ్బంది పడటం వంటి సంఘటనలు జట్టు పరిస్థితిని తెలియజేస్తున్నాయి. ఇలాంటి సమయంలో అసలు టీమిండియా బ్యాటింగ్‌కు కొత్త ఎనర్జీ ఎవరు ఇవ్వగలరు అనే ప్రశ్న తలెత్తుతోంది. భారత టెస్ట్ క్రికెట్ జట్టు బ్యాటింగ్ ప్రదర్శన ప్రస్తుతం తీవ్ర విమర్శల పాలవుతోంది. సొంత గడ్డపై న్యూజిలాండ్‌తో 3–0 తేడాతో ఓడిపోవడం, సౌతాఫ్రికా పై కేవలం 124 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని కూడా ఛేదించలేక ఇబ్బంది పడటం వంటి సంఘటనలు జట్టు పరిస్థితిని తెలియజేస్తున్నాయి. ఇలాంటి సమయంలో అసలు టీమిండియా బ్యాటింగ్‌కు కొత్త ఎనర్జీ ఎవరు ఇవ్వగలరు అనే ప్రశ్న తలెత్తుతోంది. దేశవాళీ క్రికెట్‌పై దృష్టి సారిస్తే అనేకమంది యువ ఆటగాళ్లు నిలకడగా భారీ




పరుగులు చేస్తూ సెలెక్టర్ల దృష్టిని ఆకర్షిస్తున్నారు. ఈ ఆటగాళ్లు కేవలం స్పిన్నర్లను మాత్రమే కాదు, వేగవంతమైన పేస్ బౌలింగ్‌ను కూడా తమ అద్భుతమైన టెక్నిక్, సహనంతో ఎదుర్కోగలరు. ఈ యువకులకు అవకాశం ఇస్తే, టీమిండియా బ్యాటింగ్ లైనప్‌కు కొత్త బలం చేకూరుతుంది. టెస్ట్ జట్టులో మార్పు తీసుకురాగల నలుగురు ముఖ్యమైన ఆటగాళ్లు ఎవరో తెలుసుకుందాం 1. రవిచంద్రన్ స్మరణ్ కేవలం 22 సంవత్సరాల వయసులోనే రవిచంద్రన్ స్మరణ్ దేశవాళీ క్రికెట్‌లో పెద్ద పేరు సంపాదించుకున్నాడు. 2024 లో తన ప్రయాణాన్ని మొదలుపెట్టిన ఈ ఆటగాడు కేవలం

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur . ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell : 6303427710